కరీంనగర్ వార్త
కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల
బుధవారం 19, మార్చి 2025 16 పేజీలు



## ఆయిల్ ఫామ్ సాగుపై ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలి




16లో.. జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్



# తూకంలో మోసం



2 లో..

**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వినియోగదారులను ఎలాంటి మోసాలు చేయవద్దని పదే పదే చెబుతున్నప్పటికీ కిరాణాలు, సూపర్ మార్కెట్లు, పెట్రోల్ బంకుల, నిత్యావసర సరుకులో తూకాల్లో అనేక మోసాలు పలువురు చేస్తుండగా వినియోగదారులు మోసపోతున్న సంబంధిత అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు.జగిత్యాల జిల్లాలో జగిత్యాల కోరుట్ల ,మెట్పల్లి ,రాయికల్, ధర్మపురి ,ఐదు మున్సిపాలిటీలు ఉండగా 20 మండలాలు ఉన్నాయి. జిల్లాలో సూపర్ మార్కెట్లో కిరాణా దుకాణాలు, సినిమా థియేటర్ల లో ఆర పదార్థాల విక్రయాలు,పెట్రోల్ బంకులు, రోడ్ల పైన విక్రయాలు జరిపే కూరగాయలు పండ్లు, తదితర వాటిలో అధిక ధరలకు విక్రయాలు చేస్తూ, తూకంలో మోసాలు చేస్తూ వినియోగదారులను తీవ్రంగా నష్టపరుస్తున్నారు వే యింగ్ మిషన్లలోని లొసుగులు తెలుసుకొని రీడింగ్ తప్పుగా నమోదు చేయడం, తరాజు బాట్ల ను ముద్రలు వేయించకపోవడం వాడి వాడి అరిగిపోవడంతో వ్యాపారులు దాదాపు కిలోకు 100 నుండి 150 గ్రాముల వరకు తక్కువగా ఇస్తూ..

- దుకాణాలలో వివరాలు లేకుండానే ప్యాకెట్లు అమ్మకాలు
- అనుమతు లేకుండానే నిత్యవసర ప్యాకెట్ల తయారీ
- ఒక కిలో కు 100 నుండి 150 గ్రాములు నిత్యవసర సరుకులు తక్కువగా అమ్మకాలు
- గడువు దాటిన ప్యాకెట్లు అమ్మకాలు
- సంవత్సరాలు గడిచిన ముద్రలు వేయని తరాజు బాట్లు
- వేయింగ్ మిషన్లలో తూకం మార్పులు
- మోసపోతున్న వినియోగదారులు
- తనిఖీలు చేయని అధికారులు
- తూనికల కొలతల అధికారుల పర్యవేక్షణ కరువు..
- తీవ్రంగా నష్టపోతున్న వినియోగదారులు

## పంటలు ఎండిపోతున్నాయి..
# మీకు దండం పెట్టి చెబుతున్నా..



16లో..

### ఆయకట్టు చివరి భూములకు నీరు అందించండి.. అసెంబ్లీలో ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి మొర..

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**
రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి బిఆర్ఎస్ శాసనసభ్యులు ఉన్న నియోజకవర్గాలలో అభివృద్ధికి ప్రభుత్వం సహకరించకుండా కక్ష సాదింపు దోరణి చేపడుతున్నారని, కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంతో పాటు పలు నియోజకవర్గాలలో ఆయకట్టు చివరి భూమి వరకు సాగునీరు అందక పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందని అసెంబ్లీ సాక్షిగా మీకు చేతులెత్తి దండం పెడుతున్నా.. సాగునీరు విడుదల చేయండి మహాప్రభో.. అంటూ హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్‌రెడ్డి మొర పెట్టుకున్నారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ అనుమతితో అసెంబ్లీలో మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గంలో సాగునీటి కోసం రైతులు అలమటిస్తున్నారని, తక్షణమే ప్రభుత్వం జోక్యం చేసుకుని, తగు చర్యలు చేపట్టాలని కౌశిక్‌రెడ్డి విజ్ఞప్తి చేసారు.



9లో..

## పర్యావరణ పరిరక్షణలో
# పిచ్చుకల పాత్ర కీలకం

జీవవైవిద్యం నేటి తక్షణావసరం.. కలెక్టర్ పమేలా సత్పతి..

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**
కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో మంగళవారం నిర్వహించిన ప్రపంచ పిచ్చుకల దినం 2025 కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నేడు జీవవైవిద్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణలో, జీవవైవిద్యం కాపాడడంలో పిచ్చుకల పాత్ర..

## తాగు నీటికి ఇబ్బందులు రాకుండా పకడ్బందీ చర్యలు

### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



8లో..

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:**
వేసవి కాలంలో జిల్లాలో ఎక్కడ త్రాగునీటి ఇబ్బందులు రాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ త్రాగు నీటి సరఫరా, సమ్మర్ యాక్షన్ ప్లాన్ పై సంబంధిత అధికారులతో సమీక్షి ంచారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలో మిషన్ భగీరథ గ్రిడ్, ఇంట్రా త్రాగు నీటి సరఫరా లో భాగంగా చేపట్టిన పనులు, ప్రస్తుతం నీటి సరఫరా జరుగుతున్న ఆవాసాలు, వాటర్ సోర్స్, సమస్యాత్మక ప్రాంతాలు , సమ్మర్ యాక్షన్ ప్లాన్ తదితర అంశాలను కలెక్టర్ మండలాల వారీగా సమీక్షించే అధికారులకు పలు సూచనలు జారీ చేశారు.

# తూకంలో మోసం

మొదటి పేజి తరువాయి..

వినియోగదారులను నష్టపరుస్తున్నారు. ఇలా కూరగాయల వ్యాపారుల నుంచి మొదలు కొని పెద్ద పెద్ద సూపర్‌మార్కెట్ల, చిన్న పెద్ద కిరాణా కోట్లు, రోడ్ల పైన అమ్ముకునే నిత్యవసర సరుకులు కూరగాయలు, పండ్లు, తూకంలో అక్రమాలకుపాల్పడుతున్నారు. అంతేకాక వివిధ నిత్యవసరం వస్తువులనుప్యాకెట్లలో నింపి ఏదో చిన్న స్టిక్కర్ అంటిస్తూ మోసం చేస్తున్నారు. కొన్నీ చోట్ల ఎలాంటి స్టిక్కర్లు వేయకుండా, ధర లేకుండానే విక్రయిస్తుండగా, మరికొన్ని చోట్ల షాపునకు సంబంధించి స్టిక్కర్ వేస్తూప్రజలను మభ్యపెడుతున్నారు. ప్రజల అవసరాను వ్యాపారులు అవకాశంగా మార్చుకుని ప్యాకెర్లూపంలో వస్తువులను అంటగడుతున్నారు. అంతేకాకుండా కొన్ని సూపర్ మార్కెట్లలో గడువు దాటిన నిత్యవసర వస్తువులు బిస్కెట్లు తిను బండారు విక్రయిస్తున్నారు. ఇన్నిజరుగుతున్నా తూనికలు, కొలతల శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారనీ పలువురు ఆరోపిస్తున్నారు. ఫిర్యాదులు అందినప్పుడే దాడులు చేస్తూ కేసులు నమోదు చేస్తున్నారే తప్ప తర్వాత ట్టించుకోవడం లేదనే విమర్శలు వెల్లి వెతుకుతున్నాయి. అనుమతి లేకుండానే ప్యాకెట్ల తయారీ...ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఏదైనా నిత్యావసవస్తువులు ప్యాకింగ్ చేయాలంటే తప్పనిసరిగాతూనికలు కొలతల శాఖ అధికారుల నుంచి అనుతులు తీసుకోవాలి. కానీ ఎలాంటి అనుమతులులేకుండానే కిరానాల్లో సూపర్ మార్కెట్లలో, ఆయిల్ మిల్లులలో, పప్పులు, చక్కెర, గోదుపిండి తదితర వస్తువులను ప్యాకింగ్ చేస్తూ విక్రయిస్తున్నారు. వీటితో పాటు తినుబండారాలైన చిప్స్,మురుకులు, కార, బోంది తదితరవాటిని ప్యాకింగ్‌లు చేస్తూ విక్రయిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనప్రకారం నిత్యావసర వస్తువులపై సంబంధిత కంపెనీ చిరునామాతో పాటు పూర్తి వివరాలు ఉండాలి. కానీ పలుచోట్ల ఇలాంటివి కన్పించవు. జోరుగా జీరో దందా....జిల్లాలోని పలువురు వ్యాపారులు పన్ను లు తప్పించుకోవడానికి జీరో దందాకు పాల్పడుతున్నట్లుఆరోపణలు విన్పిస్తున్నాయి. ప్యాకెట్లపై ఎలాంటి పేర్లు గాని ప్యాకింగ్ తేది గాని ఎక్స్పైరీ డేట్ కానీ ఏది లేకుండానే విక్రయిస్తున్నారు. కిలోకు 820 గ్రాములే చూపుతున్న వేయింగ్ మిషన్‌అంతా కనికట్టు.. ఓవైపు పెట్రోలు కల్తీ ..రోవైపు కొలతల్లో తేడాలు... అంతేకాకుండాకనీస సౌకర్యాలు కల్పించడంలో నిరక్ష్యం.. ఇదీ జిల్లాలో అధిక శాతం పెట్రోలు బంకు లు పెట్రోల్ డీజిల్ పోసేటప్పుడు కొలతలు సక్రమంగా లేవంటూ వినియోగదారులు పలుమార్లు ఫిర్యాదులు చేయడం పెట్రోల్ బంకు యజమానులతో ఘర్ష నలు పడడం జిల్లాలో కొనసాగుతూనే ఉంది.. ఎక్కడా నిబంధనలు పాటించిదాఖలాలు కనిపించవు. .అనేక దుకాణాలలో సూపర్ మార్కెట్లలో కిరాణా షాపులలో రిటైల్ హోల్సేల్ షాపులలోముద్రణ, తేదీ, కన్జుమర్ నంబరు లేకుండానే కిలో,అరకిలో, పావుకిలో చొప్పున విక్రయిస్తూ జీరో దందాను కొనసాగిస్తున్నారు. రోడ్లు పైన విక్రయాలు జరిపే పండ్లు కూరగాయలు ఇలా అనేక రకాలుగా తరాజు బాట్లతో అమ్మకాలు జరుపుతున్న వ్యాపారులు బాట్లకు తరాజులకు ముద్రలు వేయించుకోకపోవడం అవి అరిగిపోవడం వినియోగదారులు 100 నుండి 150 గ్రాముల సరుకులు నష్టపోవడం జరుగుతుంది. పట్టించుకోని అధికారులుజగిత్యాలలో తూనికల కొలతల శాఖ కార్యాలయంఉన్నా లేన ట్లేనని పలువురు విమర్శిస్తున్నారు అధికారులు పట్టించుకోవడం లేదనే పలు ఆరోణలున్నాయి. నెలలో ఒక్కసారైనా తనిఖీలు చేట్టడం లేదు. తప్పులు చేసిన వ్యాపారులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. దీంతో వ్యాపారులది ఇష్టారాజ్యంగామారింది. షాపుల్లోని వేయింగ్ మిషన్లలోవ్యత్యాసం రాకుండా నిత్యం తనిఖీలు చేపట్టాలి. కానీ అటువైపే చూడడం లేదు. ధరల్లో సైతం తేడాలునిబంధనల ప్రకారం ఎమ్మార్పీ రేట్లపైనే వస్తువులను విక్రయించాల్సి ఉండగా కొన్ని షాపుల్లో నిబంధనలు పాటించడం లేదన్నా ఆరోపణలు ఉన్నాయి. ఎమ్మార్పీ కన్నా ఎక్కువ రేట్లకు విక్రయిస్తూప్రజలను మోసం చేస్తున్నారు. సినిమా థియేటల్లోనైతే ఇష్టారాజ్యంగా ధరలు ప్రకటించి విక్రయిస్తున్నారు. కొత్త సినిమా రోజు సినిమా థియేటర్లలోఒక కూల్డ్రింక్ రూ.40 నుంచి రూ.50 వరకు విృయిస్తారు. ఒక పాప్కార్న్ రూ.40కి అమ్ముతారు. వాటర్ప్యాకెట్స్ రూ.10, వాటర్ బాటిల్స్ రూ.40, చిప్స్ రూ.30కి విక్రయిస్తున్నారు. అధికారులు పట్టించుకోవడం లేదు. ప్రతీ ప్యాకింగ్పైఅయినావివరాలు ఉండాలిప్రతీ ప్యాకింగ్ వస్తువుపై సంబంధికంపెనీ ముద్రణ, కన్జూమర్ నంబరు, ఎమ్మార్పీ రేట్లు ఉండాలి. తూనికలు, కొలతల అధికారుల అనుమతిలేనిది ప్యాకింగ్ వస్తువులను విక్రయించ రాదు, తనికెళ్ల కొలతల అధికారులు సూపర్ మార్కెట్లో కిరాణా షాపులు పెట్రోల్ బంకులలో రోడ్ల పైన విక్రయించే పండ్లు, కూరగాయలు తదితరు వాటిని తనిఖీలు చేయడం లేదని ఒకవేళ దొరికిన వారిపై ఎలాంటి చర్యలు కానీ కేసులు గాని నమోదు క చేయడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తూనికల కొలతల అధికారులు జిల్లాలో అక్రమ వ్యాపారాలు చేస్తున్న సూపర్ మార్కెట్లో కిరాణా కోట్టు లలో రోడ్ల పైన విక్రయించే పండ్లు ,కూరగాయలు పెట్రోల్ బంకులు, సినిమా థియేటర్లలో తదితర వాటిలలో తనిఖీలు నిర్వహించి తక్కువ బరువుతో విక్రయాలు జరగకుండా చూడాలని ఏ లాంటి అనుమతులు లేకుండా నిత్యవసర సరుకులు ప్యాకెట్లు చేయడం అరికట్టాలని వేయింగ్ మిషన్లు తరాజు బాట్లు ముద్ర తప్పనిసరిగా వేయాలని అధికారులు వీటిపై ప్రత్యేక దృష్టి నిబంధనలు పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

**తూకంలో మోసం చేసిన అధిక ధరలకు అమ్మిన , సరుకులు ప్యాకింగ్ లు చేసిన కేసులు నమోదు చేస్తాం..**

**ఆజిజ్ భాష: జిల్లా తూనికల కొలతల అధికారి జగిత్యాల జిల్లా..**




జిల్లాలో ఎవరైనా తూకంలో మోసం చేయడం కానీ నిత్యవసర సరుకులు అధిక ధరలకు అమ్మడం కానీ ఎలాంటి అనుమతులు లేకుండా ప్యాకింగ్లు చేసి విక్రయాలు చేయడం కానీ, సినిమా థియేటర్లలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం కాకుండా అధిక ధరలకు తినిబండారాలు అమ్మకాలు జరిపే నట్టు తెలిస్తే నిబంధన ప్రకారం కేసులు నమోదు చేస్తామని పేర్కొన్నారు. వినియోగదారులు ఫిర్యాదు చేసిన వెంటనే సంబంధిత దుకాణదారులపై కేసులు నమోదు చేస్తున్నామని ప్రభుత్వ ఆదేశాల ప్రకారం తనిఖీలు చేస్తున్నామని పేర్కొన్నారు. పెట్రోల్ బంకులలో కానీ సూపర్ మార్కెట్లలో కానీ కిరాణా షాపుల లోకాని ప్రభుత్వ నిబంధనల ప్రకారం విక్రయాలు జరపాలని వినియోగదారులు మోసం చేయవద్దని పేర్కొన్నారు, వేయింగ్ మిషన్లలో కొలతలు మార్చా రాదని తరాజు బాట్లు ముద్రలు వేయించుకోవాలని ప్రభుత్వ నిబంధనలు వ్యతిరేకించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.

# పంటలు ఎండిపోతున్నాయి..
# మీకు దండం పెట్టి చెబుతున్నా..

మొదటి పేజి తరువాయి..

నియోజకవర్గంలోని కమలాపూర్ మండలంలోని శ్రీరాములపల్లి, అంబాల, శనిగరం, గునిపర్తి, మాదన్నపేట్, లక్ష్మిపూర్, గోపాల్‌పూర్, బద్వాన్‌పల్లి గ్రామాలలో సాగునీరు అందక వేలాది ఎకరాలు పంటలు ఎండిపోయే ప్రమాదం పొంచి ఉందన్నారు. అదేవిధంగా జమ్మికుంట మండలంలోని వావిలాల, నగురం, నాగారం, ఇల్లందకుంట మండలంలోని బూజునూరు, సీతంపేట, పాతర్లపల్లి, మల్రివానిపల్లి, బోగంపాడు గ్రామాలకు 29ఎల్ కెనాల్ ద్వారా నీరు అందించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి అసెంబ్లీలో తీవ్రంగా గళమెత్తారు.

**కల్వల ప్రాజెక్టుకు మరమ్మత్తులు ఎందుకు చేపట్టడం లేదు...?**

కరీంనగర్ పాత జిల్లా పరిధిలోని కల్వల ప్రాజెక్టు కొద్ది సంవత్సరాల క్రితం అధిక వర్షాల వల్ల కొట్టుకుపోయిన సంఘటన విధితమే. ఈ ప్రాజెక్టు కింద వీణవంక మండలంలో సుమారు 6-7 వేల ఎకరాలకు ఈ ప్రాజెక్టు నుండి సాగునీరు అందుతుందని, ప్రాజెక్టు వరదలకు కొట్టుకుపోవడంతో, పంట భూములు బీళ్లుగా మారాయని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి అసెంబ్లీలో ఆవేదన వ్యక్తం చేసారు. కల్వల ప్రాజెక్టు మరమ్మత్తుల కోసం డిపిఆర్ సిద్దంగా ఉన్నప్పటికి రాష్ట్ర ప్రభుత ్వం ఇప్పటి వరకు ఎలాంటి పనులు ప్రారంభించకపోవడం బాధకరమని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేసారు. సంవత్సరం క్రితం ఈ ప్రాజెక్టు మరమ్మత్తుల కోసం ప్రత్యేక్షంగా కలిసి వినతిపత్రం సమర్పించినప్పటికి ఈరోజు వరకు అతి.. గతి లేదన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో పలు అభివృద్ది పనులకు వెయ్యికోట్ల రూపాయలు మంజూరు చేయాలని అసెంబ్లీలో ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి విజ్ఞప్తి చేసారు. స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ అభివృద్ధికి 800కోట్లు ఇచ్చిన ప్రభుత్వం హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి ఎందుకు నిధులు కేటాయించడం లేదని అసెంబ్లీలో ఘాటుగా ప్రశ్నించారు. ప్రభుత్వం అనిచివేత దోరణిలో ఎమ్మెల్యేలను కించపర్చడానికి అభివృద్ది పనులకు నిధులు కేటాయించకుండా తత్సారం చేస్తుందని కౌశిక్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేసారు. హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన అభివృద్ధి పనులకు వెయ్యికోట్ల రూపాయల నిధులు విడుదల చేయాలని కౌశిక్‌రెడ్డి డిమాండ్ చేసారు.

**రైతు రుణమాఫీ వంధశాతం అయితే.. రాజీనామా చేస్తా.. కౌశిక్ సవాల్**



తెలంగాణ రాష్ట్రంలోని 119 శాసనసభ నియోజకవర్గాలతో పాటు హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలో 107 గ్రామాల పరిధిలో ఏ ఒక్క గ్రామంలోనైన రైతులకు వందశాతం రుణమాఫీ జరిగినట్లు కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపిస్తే.. తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసేందుకు సిద్దమని కౌశిక్‌రెడ్డి అసెంబ్లీలో సవాల్ విసిరారు. ఏ గ్రామానికి వెళ్లిన 30-44శాతం వరకే రుణమాఫీ జరిగిందని, అర్హులైన పేద రైతులకు ఇంత వరకు రూపాయి కూడా రుణమాఫీ జరగలేదని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేసారు. ప్రజల హక్కుల కోసం, ప్రజల అభివృద్ది కోసం నేను ఎప్పుడు పోరాడుతానని నియోజకవర్గ ప్రజలకు న్యాయం జరిగేవరకు ప్రభుత్వం ఎన్ని తప్పుడు కేసులు పెట్టిన, ఎన్ని బెదిరింపులకు పాల్పడిన నా హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలకు న్యాయం జరిగే వరకు వెనక్కు తగ్గను గాక.. తగ్గను అని, అసెంబ్లీలో ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి శపథం చేసారు. సాగునీటి కోసం ప్రభుత్వం, అధికార యంత్రాంగం ఎంతమాత్రం కాలయాపన చేయొద్దని తక్షణమే ఆయకట్టు చివరి భూములకు నీరు అందేలా చర్యలు చేపడితే వేలాది ఎకరాలలో పంటలు రైతుల చేతులకు అందుతాయని మరోసారి చేతులెత్తి కౌశిక్‌రెడ్డి స్పీకర్‌కు దండం పెట్టారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజురాబాద్ మండలం తుమ్మనపల్లి గ్రామంలో మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో తుమ్మనపల్లి గ్రామానికి చెందిన బాణాల బక్కారెడ్డికి గాయాలయ్యాయి. వివరాల ప్రకారం.... బక్కారెడ్డి మోటార్ సైకిల్ పై వస్తుండగా కారు ఢీకొందని, ఈ సంఘటనలో ఆయనకు తీవ్ర గాయాలు కావడంతో వెంటనే చికిత్స నిమిత్తం హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## సిపి ని కలిసిన వేములవాడ ఏ.ఎస్.పి



కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

కరీంనగర్ పోలీస్ కమీషనర్ గా భాధ్యతలు తీసుకున్న గౌస్ ఆలం ను వేములవాడ డివిజన్ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి ఐపీఎస్ మంగళవారం కమీషనరేట్ కేంద్రంలోని పోలీసు కమీషనర్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.

## సిపిని కలిసిన జిల్లా వైద్య ఆరోగ్య అధికారి

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

కరీంనగర్ నూతన పోలీస్ కమీషనర్ గా భాధ్యతలు తీసుకున్న గౌస్ ఆలం ను , కరీంనగర్ డి.ఎం.హెచ్.ఓ. డాక్టర్ కె వెంకటరమణ , డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ. డాక్టర్ సాహిదా, డాక్టర్ సనా ఎం. సి. హెచ్. ప్రోగ్రామర్ అధికారులు మంగళవారం కమీషనరేట్ కేంద్రంలోని పోలీసు కమీషనర్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.



# ప్రభుత్వ వసతి గృహాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

బిజెపి పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్
సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



ప్రభుత్వ వసతి గృహాలలో మౌలిక సదుపాయాలతో పాటు నాణ్యమైన భోజనాన్ని అందించాలని బిజెపి పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. చిన్న బోనాల లోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్(గురుకుల) లో ఐదవ తరగతి చదువుతున్న సువర్ణను కుక్క కరవడంతో తీవ్ర గాయాలు ఆసుపత్రిలో చేరి చేర్చడం జరిగింది . మంగళవారం ఆస్పత్రిలో అమ్మాయిని పరామర్శించి గురుకుల పాఠశాలకు వెళ్లి అక్కడ సౌకర్యాలు పరిశీలన చేయగా గత సంవత్సర కాలం నుండి ఈ హాస్టల్లో పిల్లలకు వాష్ రూమ్ కు సంబంధించిన డ్రైనేజీ లైన్ శిథిలావస్థలో ఉన్నాయని ప్రిన్సిపాల్ తెలిపారని అన్నారు. అమ్మాయిలు వాష్ రూమ్ కు బయటకు వెళ్లే పరిస్థితిలో పిల్లలు బయటకు వెళ్లడంతో కుక్కల బెడద ఎక్కువగా ఉండి అమ్మాయిని కుక్క కరిచిందని ప్రిన్సిపాల్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కేజీ టు పీజీ విద్య ఉచితమని చెప్పినా ప్రభుత్వం ఈ హాస్టల్లో వాష్రూములు నిర్మించలేని సహాయ స్థితిలో ఉందన్నారు. సీఎం ప్రత్యేకమైన చొరవ తీసుకొని సాంఘిక సంక్షేమ హాస్టల్లో అన్ని వసతులు ఏర్పాటు చేయాలని భారతీయ జనతా పార్టీ తరపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కొండ నరేష్, ఉపాధ్యక్షులు గాజుల సదానందం, మెరా శ్రీహరి, ఉరగొండ రాజు, పట్టణ కార్యదర్శి పంపరి అర్జున్, కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షుడు సుంకరి బాలకిషన్, ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షుడు అంకారపు రాజు, వేముల సురేష్, మేర్గు శ్రీనివాస్, కొంపెల్లి మురళి, మామిడాల మహేష్, కోడం బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు

## రాజీవ్ యువ వికాసం ప్రవేశ పెట్టడం పట్ల సంబురాలు

గోదావరిఖని, ప్రభాతవార్త:



రాష్ట్రంలో ఐదు లక్షల మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్న ఆలోచనతో 6 వేల కోట్ల రూపాయలతో రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ యూత్ కాంగ్రెస్ రామగుండం నియోజక వర్గ అధ్యక్షుడు నజీముద్దీన్ ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో మంగళవారం సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా టపాసులు కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయం ఉపాధి కింద అస్కలైన, అర్హులైన నిరుద్యోగ యువతీ, యువకులకు ఈ పథకం ప్రయోజనం చేకూరాలని, జూన్ 2వ తేదీన 5 లక్షల మంది లబ్దిదారులను ప్రకటిస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని రామగుండం నియోజకవర్గ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ కార్పొరేషన్ అధ్యక్షుడు కౌటం సతీష్, నాయకులు దీటి బాలరాజ్ కుమార్, ముస్తఫా, నాయిని ఓదెలు, గట్ల రమేష్, కొప్పుల శంకర్, బొమ్మక రాజేష్, చుకల శ్రీనివాస్, దాసరి సాంబమూర్తి, దూళికట్ట సతీష్, ఖాజా నజీముద్దీన్ తదితరులున్నారు.

## ఎల్లమ్మ వద్ద మహిళ మెడలోనుండి చైన్ చోరీ

మెట్ పల్లి, ప్రభాతవార్త:

మండలం లోని వెల్లుల్ల ఎల్లమ్మ ఆలయం వ నిర్మల్ జిల్లా లక్ష్మణ చందా మండలం మునుపల్లి గ్రామానికి చెందిన దోడ రమ్య మెడలోనుండి గుర్తుతెలియని వ్యక్తులు మంగళవారం సుమారు రెండు తులాలు గల బంగారం చైన్ ఎత్తుకెళ్లినట్లు ఎస్ ఐ కిరణ్ కుమార్ తెలిపారు.బాధితురాలు వెల్లుల్ల గ్రామ ఎల్లమ్మ మొక్కు తీర్చుకొందామని కుటుంబసభ్యులతో కలిసి వచ్చి మొక్కు తీర్చుకొన్న అనంతరం.. తన కొడుకుకు అన్నం తినిపిస్తూ ఉండగా గుర్తు తెలియని వ్యక్తి ద్విచక్ర వాహనంపై వచ్చి,వాహనం పక్కన ఆపి ఆమె వెనక నుండి వచ్చి ఆమె మెడలో ఉన్న పుస్తెలతాడును తెంపుకొని పారిపోయినాడు.బాధితురాలు దొడ రమ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు, ఎస్ ఐ కిరణ్ కుమార్ తెలిపారు.

## హత్య కేసులో నిందితుని అరెస్ట్ మనమడే

నిందితుడుకరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

కొత్తపల్లి గ్రామ శివారులో ఈనెల 15న హత్యకు గురైన వృద్ధురాలి కేసులో నిందితుడిని సోమవారం రాత్రి పోలీసులు అరెస్టు చేశారు .కొత్తపల్లి స్టేషన్ హౌస్ ఆఫీసర్ ప్రొబేషనరీ ఐపిఎస్ అధికారిని వసుంధర యాదవ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ కు చెందిన తనుకు వెంకటమ్మ (70) మగ పిల్లలు లేకపోవడంతో బిడ్డ కొడుకు అయిన తనుకు చంద్రశేఖర్ (31) ని కొన్ని సంవత్సరాల కిందట దత్తత తీసుకుంది. గత నాలుగేళ్ల క్రితం దత్తత తీసుకున్న చంద్రశేఖర్ కు వివాహం జరిపించింది. తన వద్ద ఉన్న బంగారం, డబ్బులు ఆడబిడ్డలకే ఇచ్చి తనకు అన్యాయం చేస్తోందంటూ తరచూ గొడవపడేవాడు. చంద్రశేఖర్ అమ్మమ్మతో గొడవపడి గత సంవత్సర కాలంగా భార్యతో కలిసి కరీంనగర్ లో అద్దెకు ఉంటున్నారు. ఇటీవల వెంకటమ్మ కోహెడ మండలం రామచంద్రపూర్ లో ఉన్న బంధువుల వద్దకు వెళ్లి ఉంటోంది. ఈనెల 15న మనవడు ఆయిన చంద్రశేఖర్ ఎల్ఐసి డబ్బులు వచ్చాయంటూ ఫోన్లో చెప్పి వెంటనే కరీంనగర్ కు రావాలని చెప్పాడు. బంధువులు ఆమెను కరీంనగర్ కు బస్సు ఎక్కించారు. చంద్రశేఖర్ అమ్మమ్మ రాక కోసం తన స్నేహితుని వద్దనుండి కారును తీసుకొని ఆమె రాక కోసం బస్టాండ్ లో ఎదురు చూశాడు. వెంకటమ్మ బస్సు దిగగానే జగిత్యాలకు వెళ్లి డబ్బులు తీసుకురావాల్సి ఉన్నట్లు చెప్పి ఆమెను కారులో ఎక్కించుకొని వెళ్లాడు. అక్కడ అధికారులు అందుబాటులో లేరని చెప్పి సాయంత్రం వేళ తిరుగు ప్రయాణం అయ్యారు. ముందే అనుకున్న పథకం ప్రకారం కొత్తపల్లి శివారు ఎస్ఆర్ఎస్పి కెనాల్ వద్దకు చేరుకోగానే తనకు మూత్ర విసర్జన వస్తోందంటూ కారును ఆపి దిగి ఆమెను కూడా దిగుమని చెప్పాడు. విసర్జన చేస్తున్నట్లు నటించి వెనుక నుంచి వచ్చి వెంకటమ్మ మెడభాగంలో కత్తితో నరికి తర్వాత గొంతు భాగంలో కూడా కత్తితో నరికి చనిపోయినట్లు నిర్ధారించుకొని పరారయ్యాడు. హత్య చేసిన అనంతరం చంద్రశేఖర్ కారును తన స్నేహితుడికి అప్పగించి వరంగల్ లో షెల్టర్ తీసుకున్నాడు. రెండు రోజులుగా గాలించినా పోలీసులు సోమవారం రాత్రి అదుపులోకి తీసుకొని కోర్టులో హాజరు పరిచారు.కోర్టు రిమాండ్ విధించడం తో జైలుకు తరలించారు.

## ప్రభుత్వ భూములను కాపాడేందుకు చర్యలు

### నర్సింగాపూర్ లో ప్రభుత్వ భూమి

### ఆక్రమించుకున్న వారి పట్టాలు రద్దు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

| | | | | |
|---|---|---|---|---|
| | [illegible] | | | |
| 2 | [illegible] | 437/[illegible]/1 | 2.31 | [illegible]/370-2/2023, తేది: 17.03.2025 |
| 3 | [illegible] | 437/[illegible] | 0.30 | [illegible]/370-3/2023, తేది: 17.03.2025 |
| 4 | [illegible] | 437/[illegible]/2 | 0.15 | [illegible]/370-4/2023, తేది: 17.03.2025 |
| 5 | [illegible] | 437/[illegible]/1 | 0.15 | [illegible]/370-5/2023, తేది: 17.03.2025 |
| 6 | [illegible] | 437/[illegible] | 1.20 | [illegible]/370-6/2023, తేది: 17.03.2025 |
| 7 | [illegible] | 437/[illegible] | 0.15 | [illegible]/370-7/2023, తేది: 17.03.2025 |
| 8 | [illegible] | 437/[illegible] | 0.30 | [illegible]/370-8/2023, తేది: 17.03.2025 |
| 9 | [illegible] | 437/14/1/1 | 0.36 | [illegible]/370-25/2023, తేది: 17.03.2025 |
| 10 | [illegible] | 437/24 | 0.28 | [illegible]/370-39/2023, తేది: 17.03.2025 |
| 11 | [illegible] | 427/25/1 | 0.27 | [illegible]/370-41/2023, తేది: 17.03.2025 |
| | [illegible] | | | [illegible]/370-42/2023 |

జగిత్యాల జిల్లా జగిత్యాల రూరల్ మండలం నర్సింగాపూర్ గ్రామ శివారులో కొందరు వ్యక్తులు ప్రభుత్వ భూమి ఆక్రమించుకొని పట్టాలు పొందగా వాటిని రద్దు చేసి నట్లు రూరల్ తాసిల్దార్ శ్రీనివాస్ మంగళవారం ప్రకటనలు పేర్కొన్నారు. సందర్భంగా తాసిల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ నరసింగాపూర్ శివారు నందు గల రెండు సర్వే నెంబర్స్ 437 , 251లోని అసైన్మెంట్ భూములను చట్ట విరుద్ధంగా అక్రమంగా విక్రయం / కొనుగోలు చర్యలకు పాల్పడి ధరణి పోర్టల్ లో పట్టాలు మార్చుకున్న వారిపై అసైన్మెంట్ నిబంధనల ఉల్లంఘనకు పాల్పడినందున జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తెలంగాణ ప్రభుత్వం అసైన్మెంట్ భూమి (పి.ఓ.టి.) యాక్ట్1977 ప్రకారం ఫార్మ్1 ఫార్మ్2 నోటీసు జారీ చేసి అట్టి పట్టాలను రద్దు పర్చి భూమిని ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవడంతో పాటు ధరణి రికార్డులలో ప్రభుత్వ భూములుగా మార్చడం జరిగినది ఇట్టి భూములలో నిబంధనలు ఉల్లంఘించి జరిగిన ఆక్రమణలపై ఆర్.ఐ.లతో క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి సర్వే సబ్డివిజన్ నంబర్లు 15లలో 13 ఎకరాల 21 భూముల విస్తీర్ణం ఆక్రమణ పాల్పడిన 15 మందికి చట్ట ప్రకారం నోటీసులు జారీ చేసి అట్టి పట్టాలను రద్దు పరిచి భూమిని పంచనామా నిర్వహించి ప్రభుత్వ స్వాధీనంలోకి తీసుకోవడం జరిగినది పహాణీ డైరెక్ట్ ఎంట్రీలో 437 సర్వే నంబర్లోని 71 ఎకరాల 13 గుంటలు, 251 సర్వే నంబర్ లోని 19 ఎకరాల 7 గుంటల విస్తీర్ణం గల ప్రభుత్వ భూమికి సంబంధించి చట్ట విరుద్ధంగా నిబంధనలను ఉల్లంఘించి ఆక్రమణకు పాల్పడిన అస్వాధీనపరుల నుండి పట్టాలను రద్దు పరిచి స్వాధీనపర్చుకునేందుకు ఉన్నతాధికారులకు సిఫారసు చేస్తూ నివేదిక పంపించినైనది. ఈ క్రమంలో ముగ్గురు రైతులు స్వచ్ఛందంగా 3 ఎకరాల 15 గుంటల భూమిని ప్రభుత్వానికి స్వాధీపర్చడం జరిగినదని తెలియజేయడమైనది. మండల పరిధిలోని ప్రభుత్వ భూముల రక్షణకు చర్యలు తీసుకుంటామని తెలియపర్చనైనది రద్దు పరిచిన పట్టాల వివరాలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు

## నేరాలు-దారుణాలు

### నకిలీ వైద్య సర్టిఫికెట్లు ఇప్పించిన వ్యక్తుల రిమాండ్

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:

నకిలీ వైద్య సర్టిఫికేట్ లు ఇప్పించిన వారిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు స్థానిక ఎస్సై శ్రీకాంత్ గౌడ్ మంగళవారం తెలిపారు. వివరాల ప్రకారం ఇల్లంతకుంట మండలంలోని గాలిపెల్లి గ్రామంలో ఉన్న పశు వైద్య శాలలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ గా పనిచేస్తున్న కొండ ఇందిర ఈ నెల 8న ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం అదే కార్యాలయంలో అటెండర్ గా పనిచేస్తున్న కత్తి దేవమ్మ లివర్ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నానని మెడికల్ ఇన్వాల్యుడేషన్ కోసం జిల్లా కలెక్టర్ కి దరఖాస్తు పెట్టుకుంది. అట్టి దరఖాస్తును కలెక్టర్ పరిశీలించగా కత్తి దేవమ్మ నకిలీ మెడికల్ రిపోర్ట్ లు అని తేలడంతో సదరు ఇల్లంతకుంట ఎస్సై కె శ్రీకాంత్ గౌడ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కత్తి దేవమ్మ తన కూతురు కు ఉద్యోగం ఇప్పించాలనే ఉద్దేశముతో కరీంనగర్ కు చెందిన జెరిపోతుల సంజీవ్ ని సంప్రదించినట్లు తెలిపారు. దేవమ్మ వద్ద ఖర్చుల కోసం 32 వేలు తీసుకొని సంజీవ్ కు పరిచయం ఉన్న రిటైర్డ్ రెవెన్యూ ఉద్యోగి కనకయ్య ను కలిశారు. కత్తి దేవమ్మ పేరుతో సన్ షైన్ హాస్పిటల్ కరీంనగర్ కు సంబంధించిన పలు నకిలీ మెడికల్ సర్టిఫికెట్లు లను కనుకయ్య సంజీవ్ కు ఇచ్చినట్లు విచారణలో పేర్కొన్నట్లు తెలిపారు. కత్తి దేవమ్మ , జెరిపోతుల సంజీవ్ ను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించి నట్లు ఎస్సై పేర్కొన్నారు. కేసు విచారణలో ఉందని ఆయన అన్నారు.

### అప్పుల బాధతో వెల్దుర్తి గ్రామ నివాసి మృతి

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ వెల్దుర్తి గ్రామానికి చెందిన మతలాపురం రాజం 55 సంవత్సరాలు తండ్రి నరసయ్య వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు తాను చేసిన అప్పులు కట్టలేదని మానసికంగా బాధపడుతూ మంగళవారం ఉదయం పూట తనకు తానుగా వెల్దుర్తి గ్రామ శివారులోని వేప చెట్టుకు ఉరి వేసుకొని చనిపోయాడు తన కుమారుడు మతలాపురం మల్లేశం ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

### ధర్మారంలో ఆసుపత్రి సీజ్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



ధర్మారం మండల కేంద్రంలోని సూర్య ఆదిత్య నర్సింగ్ హోమ్లో గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ చేసి, అబార్షన్ చేయనున్నారన్న సమాచారం మేరకు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జి.అన్న ప్రసన్న కుమారి, డిప్యూటీ డెమో వెంకటేశ్వర్లు, ఇతర వైద్య సిబ్బంది, పోలీస్ సిబ్బంది కలిసి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. నిబంధనలు సరిగా పాటించని కారణంగా ఆసుపత్రి, స్కానింగ్ సెంటర్ల రిజిస్ట్రేషన్లను సస్పెండ్ చేసి, స్కానింగ్ మిషిన్, ఆసుపత్రిని సీజ్ చేయడం జరిగిందని డాక్టర్ జి.అన్నా ప్రసన్న కుమారి తెలిపారు. ఈ నర్సింగ్ హోమ్కు 9 బెడ్స్ తో నడుపుటకు అనుమతి ఉండగా 25 కంటే ఎక్కువ బెడ్స్ తో నడుపుతున్నారని, ఈ ఆస్పత్రిలో పునర్నిర్మాణ పనులు సివిల్ వర్క్స్ నడుస్తుండగా అదే అపరిశుభ్రమైన వాతావరణంలో ఉన్న ఆపరేషన్ థియేటర్లో ఆపరేషన్ నిర్వహించడం జరుగుతుందని, కనీస పేషెంట్ భద్రత కూడా తీసుకోవడం లేదని, సరిగా బయో మెడికల్ వేస్ట్ నిర్వహణ చేయడం లేదని, చట్ట ప్రకారం రెండు సంవత్సరాల వరకు గర్భిణీలకు స్కానింగ్ చేసిన వివరాలను జాగ్రత్త పరవాల్సి ఉండగా అలా చేయడం లేదని, గైనకాలజిస్ట్ డా లావణ్యకు మాత్రమే స్కానింగ్ చేసే అర్హత ఉండగా, వారితోపాటు అర్హత లేకున్నా డాక్టర్ శ్రీనివాస్ కూడా స్కానింగ్ చేస్తున్నాడని, డాక్టర్ లావణ్య వైద్య, ఆరోగ్య శాఖలో ప్రభుత్వ ఉద్యోగిని, వీరికి ప్రైవేట్ ఆసుపత్రిలో ప్రాక్టీస్ చేయుటకు అర్హత లేదని, స్కానింగ్ రికార్డులకు, ఫామ్ ఎఫ్లకు, ఒపి రిజిస్టర్లో ఉన్న వివరాలకు పొంతన కలవడం లేదని, ఇలాంటివి గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ చేసి అబార్షన్లను నిర్వహించుచున్నారుటకు ఆస్కారం కలుగుచున్నదని, అనుమతి లేని డాక్టర్లు కన్సల్టేంట్గా ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ ఆసుపత్రికి గతంలో నోటీసు ఇచ్చినను, సరి చేసుకోకుండా అలానే కొనసాగుచున్నదని, ఇలా నిబంధనలకు విరుద్ధంగా నడుపు తున్నందున ప్రజా శ్రేయస్సు దృష్ట్యా ఈ నర్సింగ్ హోమ్ రిజిస్ట్రేషన్ను సస్పెండ్ చేసి, సీజ్ చేయడం జరిగిందని అన్నారు.

# వైభవంగా తిరుకళ్యాణ మహోత్సవం

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**

పట్టణంలోని ఆదర్శనగర్ లో గల శ్రీ అష్టలక్ష్మి ౖ సహిత శ్రీ లక్ష్మీ ౖనారాయణ స్వామి దేవాలయంలో షోడశ (17) వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం శ్రీ అష్టలక్ష్మి ౖ సహిత శ్రీమన్నారాయణ స్వామి తిరుకళ్యాణ మహోత్సవం వైభవంగా యజ్ఞాచార్యులు సముద్రాల శ్రీరామాచార్యుల వైదిక నిర్వహణలో నిర్వహించారు. ఆలయంలి ఉదయం సుప్రభాత సేవ, నిత్యారాదన, శాత్తుముత్తై శాంతి పాఠం, చతుస్థానార్చన నిత్య హవనం, పంచసూక్తవనం, పూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం యజ్ఞచార్యులు సముద్రాల శ్రీరామా చార్యులు మాట్లాడుతూ శ్రీఅష్టలక్ష్మి ౖ సహిత శ్రీమన్నారాయణ స్వామి తిరు కళ్యాణ మహోత్సవంలో పాల్గొనడం అదృష్టంగా భావించాలన్నారు. ఈ కార్య క్రమంలో యజ్ఞాచార్యులు, సముద్రాల శ్రీరామాచార్యులు, శ్రీకాంతా చార్యులు బాలాజీ స్వామి, వరుణ్ వాసుదేవాచార్యులు, రమణాచార్యులు, ఆలయ అర్చకులు ఇందుర్తి



మధుసూదనాచారి, శ్రీపెరంబదూరి శ్రీనివాస్, మగ్రిపల్లి రంగాచార్యులు, ఆలయ నిర్వహకులు బూరుగు రామస్వామి గౌడ్ సుభద్ర, దంపతులు బూరుగు తిరుమల్, గాయత్రీ దంపతులు, ఎలిశెట్టి భూమారెడ్డి, ముత్యాల గంగాధర్, ఉప్పులూరి రాఘవులు,పడాల వెంకటేశ్వరరావు, చిలుక గంగాధర్, పరిసర గ్రామాల ప్రజలు కాలనీ వాసులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు




# తడి పొడి హానికరమైన చెత్త, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పై అవగాహన

**కోరుట్ల, ప్రభాతవార్త**



మున్సిపల్ కమిషనర్ రామకృష్ణ గారి ఆదేశాలతో స్వచ్ఛ సర్వేక్షన్ 202425 లో భాగంగా ఈరోజు ప్రజలకి మున్సిపల్ ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రత, తడి చెత్త పొడి చెత్త, హానికరమైన చెత్త, మరియు 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం గల ప్లాస్టిక్ వాడకం నిషేధం పై వార్డు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ శ్రీ వి. రామకృష్ణ మాట్లాడుతూ మీ ఇంటి నుండి వచ్చే చెత్తను తడి చెత్త, పొడి చెత్తగా వేరు చేసి, తడి చెత్తను ఆకుపచ్చ రంగు డబ్బాలో,పొడి చెత్తను నీలిరంగు డబ్బాలో వేసి మున్సిపల్ వాహనాలకు ఇవ్వాలన్నారు. తడి చెత్తను కంపోస్ట్ సెంటర్ కు తరలించి ఎరువుగా తయారు చేయటం జరుగు తుందని, పొడి చెత్తను డి.ఆర్. సి. సి, సెంటర్ కు తరలిస్తామన్నారు. పట్టణ ప్రజలు తమ ఇంటి నుండి వచ్చే చెత్తను తడి చెత్త, పొడి, హానికార చెత్తలు గా వేరు చేయుటకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# భక్తుల చెంతకే రాములోరి కళ్యాణ ముత్యాల తలంబ్రాలు

**కోరుట్ల టౌన్, ప్రభాత వార్త**



శ్రీ భద్రాద్రి, సీతారాముల కళ్యాణం ముత్యాల తలంబ్రాలను భక్తుల ఇంటి వద్దకే ఆర్టీసీ అందజేస్తుందని కోరుట్ల డిపో మేనేజర్ మనోహర్ తెలిపారు. కోరుట్ల డిపోలో తలంబ్రాల బుకింగ్ రశీదు పుస్తకాలను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ రాములోరి ముత్యాల తలంబ్రాలు బుకింగ్ కోసం భక్తులు కోరుట్ల బస్టాండ్ లోని కార్గో కార్యాలయంలో మరియు కార్గో డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ రమేష్ వద్ద, ఏజెంట్ ల వద్ద 151/ లు చెల్లించి బుకింగ్ రసీదును పొందాలని తెలిపారు. సీతారాముల కళ్యాణ అనంతరం భక్తుల ఇండ్లకు తలంబ్రాలను అందజేస్తామన్నారు. స్వామివారి కళ్యాణానికి వెళ్లలేని భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించు కొని శ్రీరాముడి ఆశీస్సులను పొందాలని తెలిపారు. శ్రీ భద్రాచలం రాములవారి కళ్యాణ ముత్యాల తలంబ్రాలను బుకింగ్ చేసుకోవడం కోసం 9154298572, 9959105928, 9705875757 చరవాణి నెంబర్లను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో కార్గో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ రమేష్ ఆఫీస్ సిబ్బంది ఉద్యోగులు పాల్గొన్నారు

# విద్యార్థులకు పెన్నులు అందజేత

**కోరుట్ల టౌన్, ప్రభాత వార్త**



పట్టణంలోని గవర్నమెంట్ ఉన్నత పాఠశాల కాల్వగడ్డ లో చదివే పదవ తరగతి విద్యార్థులకు శ్రీనివాసుల నామముగల కోరుట్ల గ్రూప్ సభ్యులు పెన్నులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్బంగా కోరుట్ల శ్రీనివాసులు సమన్వయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ పదవ తరగతి చదివే విద్యార్థిని విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు తెచ్చుకొని ఉన్నత విద్యలు అభ్యసించడానికి తొలిమెట్టు కాబట్టి సమయాన్ని వృధా చేయకుండా కష్టపడి చదవాలని, ఎలాంటి సందేహాలు ఉన్న ఆచార్య బృందంతో ఎప్పటికప్పుడు విద్యాపరమైన సందేహాలను నివృత్తి చేసుకొని పరీక్షలకు సిద్ధం కావాలని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆచార్య బృందం, శ్రీనివాసుల బృందం నీలి శ్రీనివాస్, వోడ్నాల శ్రీనివాస్ రావు, పోతుగంటి శ్రీనివాస్, బొల్లాపల్లి శ్రీనివాస్, వెలువై శ్రీనివాస్, మండలోజ్ శ్రీనివాస్, మునిగాల శ్రీనివాస్, బండారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పిఎంశ్రీ జిల్లా పరిషత్ బాలికల పాఠశాల వార్షికోత్సవ వేడుకలు

**కోరుట్ల, ప్రభాతవార్త**




పోటీ ప్రపంచంలో విద్యార్థులను ఆకర్శించడానికి పాఠశాల బృందం చేస్తున్న కృషిని అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ అంజమ్మ ప్రశంసించారు. ప్రభుత్వ ఉన్నత బాలికల పాఠశాల లో నిర్వహించిన చిత్రమాలిక కార్యక్రమాలను జిల్లా విద్యాధికారి రీ రాము ఆవిష్కరించారు. పదవ తరగతి విద్యార్థులతో ఛాయాచిత్రందిగి, 100శాతం ఫలితాలు సాధించాలని జిల్లా విద్యాధికారి రాము శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ కమీషనర్ రామకృష్ణ, మండల విద్యాధికారి గంగుల నరేషంలు మాట్లాడుతూ ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని అభినందిస్తున్నామన్నారు. విద్యా సంవత్సరంలో ప్రతీ దినం నూతనంగా నిర్వహించడం, ప్రతీ పోటీని ఛాలెంజ్గా తీసుకోవడం క్రమశిక్షణతో విద్యార్థులు మెలగడం వల్ల ఉపాధ్యాయు సిబ్బంది కృషి అని, దీని మూలంగా వార్సీకోత్సవం విజయవంతంగా చేసుకో గాలిగామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి హెచ్. కృష్ణ ఈ మోహన్ రావు, విద్యార్థులు, తల్లి తండ్రులు, స్కూల్ కంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఆమోదించిన తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు

**కోరుట్ల టౌన్, ప్రభాత వార్త**



గత ముప్పై సంవత్సరాల ఎస్సీ వర్గీకరణ పోరాటాలకు ఫలితంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో 2025 ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బిల్లుకు సహకరించిన ప్రతిపక్ష పార్టీలకు తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ, అంబేద్కర్ యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం కోరుట్లలోని టిపిఎస్ జేఏసీ కార్యాలయంలో పేట భాస్కర్ మాట్లాడుతూ జస్టిస్ షమీమ్ అక్తర్ ఏకసభ్య కమిషన్ నివేదికను అమోదించిన ప్రభుత్వం ఎస్సీ 59 కులాలను మూడు గ్రూపులుగా వర్గీకరణ చేసి అసెంబ్లీలో బిల్లు తెవడం దానికి చట్టబద్ధత కల్పించడం రాష్ట్ర ప్రభుత్వ చిత్తశుద్ధి కి నిదర్శనమనన్నారు. ఉద్యమకాలంలో మరణించిన మాదిగ ఆమరవీరుల కుటుంబ సభ్యులకు ఇందిరమ్మ ఇళ్ల లో,రాజీవ్ యువవికాస్ లో మొదటి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం అభినందనీయమని పేట భాస్కర్ తెలిపారు. ఇక రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో, ఉద్యోగాల నియామకాలతో పాటు అన్ని రంగాల్లో వర్గీకరణ అమలు జరుగుతుందన్నారు. వర్గీకరణ పోరాటంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ కృషి భవిష్యత్తు తరాలకు స్ఫూర్తి దాయకమని, ఎమ్మార్పీఎస్ మొదటి తరం ఉద్యమ నాయకులతో పాటు ప్రస్తుత నాయకులకు ఎస్సీ వర్గాలకు పేట భాస్కర్ శుభాకాంక్షలు తెలిపారు.

# ఆలయానికి వాటర్ పిల్టర్ బహుకరణ

**కోరుట్ల, ప్రభాతవార్త**



పట్టణంలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయానికి చెందిన ప్రముఖ వైద్యులు ఆడేపు అనురాగ్, హర్షిత దంపతులు వాటర్ ఫిల్టర్ ను బహుకరించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అభివృద్ధికి సహకరిస్తున్న అనురాగ్ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ నరసయ్య, అర్చకులు శ్రీకాంత్, భక్తులు గుంటుక జ్ఞానేశ్వర్, రాజయ్య, హరీష్ రాములు పాల్గొన్నారు.

# మన్నెగూడెం ఏఈ ని కలిసిన మండల యాదవ సంఘ నాయకులు

**భీమారం, ప్రభాతవార్త** నూతనంగా మన్నెగూడెం సబ్ సెంటర్ కు విద్యుత్ ఏ ఈ గా బాధ్యతలు చేపట్టిన బండారి అశోక్ ను భీమారం మండల యాదవ సంఘ అధ్యక్షులు రెబ్బాస్ మల్లయ్య మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘ నాయకులు బినవేణి రెడ్డి, మాజి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఉదిగిరి రమ్య ఆదిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్‌లో బిసిలకు 30 వేల కోట్లను కేటాయించాలి

### బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



వచ్చే బడ్జెట్ లో బిసి లకు 30 వేల కోట్లను కేటాయించాలనీబిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీ నారాయణ అన్నారు. మంగళవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో బిసి సంక్షేమ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ శాసన సభలో ప్రవేశ పోయే బడ్జెట్ లో బిసి లకు 30 వేల కోట్లను కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు రాష్ట్ర జనాభాలో సగానికి పైగా ఉన్న బిసి లకు గత ప్రభుత్వాలు మొండిచెయ్యి చూపించాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు కామారెడ్డి డిక్లరేషన్ లో బిసి లకు 100 కోట్లకు పైగా బడ్జెట్ కేటాయిస్తామని హామీలు ఇచ్చారు. ఇచ్చిన హామీలను నామ మంత్రంగానే 6,7 కోట్లు మాత్రమే కేటాయించారన్నారు రాష్ట్ర జనాభాలో సగానికి పైగా చట్టసభల్లో బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు పొందేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని వాటిని అమలు జరిగేలా, బిసి లకు సబ్ ప్లాన్ వెంటనే అమలు చేయాలని, బిసి లకు కాంట్రాక్టులో 40 శాతం బిసి రిజర్వేషన్ కల్పించాలని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీ నారాయణ డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుపురం రాంచందర్, మహిళా సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాచకొండ రోజా సాంస్కృతిక కార్యదర్శి బొమ్మిడి నరేష్ కుమార్, యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు, అనుమల్ల సంజయ్ సామ్రాట్, నియోజకవర్గ అధ్యక్షురాలు బండపెల్లి మల్లీశ్వరి, పట్టణ అధ్యక్షుడు రాపర్తి రవి, యూత్ కో ఆర్డినేటర్ హృషికేష్, బండపెల్లి నర్సయ్య,లతోపాటు లతోపాటు బిసి నాయకులు

# కాంగ్రెస్ ఛారిత్రాత్మక నిర్ణయం

### టీ బీసీ జేఏసీ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు పెట్టి కాంగ్రెస్ పార్టీ చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని టీ బీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రం లోని టీ బీసీ జేఏసీ భవన్ లో ఆయన విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన కుల గణన దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని, బీసీ సంక్షేమ మంత్రి శాసనసభ లో అన్నట్లుగా బీసీ వర్గాలు వెనుక బడిన వర్గాలు కావు.. వెన్నెముక వర్గాలేనన్నారు. రిజర్వేషన్ల పెంపుకు రాజ్యాంగ సవరణ చేయించేందుకు రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. తమిళనాడు లో రిజర్వేషన్లను రాజ్యాంగం లోని 9వ షెడ్యూల్ లో చేర్చినట్లు తెలంగాణ బీసీ రిజర్వేషన్లను కూడా చేర్చాలని టీ బీసీ జేఏసీ తరపున కేంద్రాన్ని కోరుతున్నాం. పార్లమెంట్ లో ఆమోదం పొంది చట్టసభలు, విద్య, ఉద్యోగ రంగాల్లోని 42 శాతం అవకాశాలు దక్కితే హర్షిస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు కొండా లక్ష్మణ్, కార్యదర్శి ములస్తం శివ ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి బండారి విజయ్, ఉపాధ్యక్షుడు సింగం భాస్కర్, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి వెల్ముల ప్రకాష్ రావు, సంయుక్త కార్యదర్శి దిండిగాల విఠల్, లీగల్ జిల్లా అధ్యక్షుడు పుప్పాల సత్యానారాయణ, మహిళా జేఏసీ జిల్లా అధ్యక్షురాలు కస్తూరి శ్రీమంజరి, జగిత్యాల పట్టణ అధ్యక్షురాలు సింగం పద్మ తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## అంగన్వాడీ ఉద్యోగులకు నెలకు 18 వేల వేతనం ఇవ్వాలి

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడి టీచర్స్, హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించిన 48 గంటల ధర్నాలో భాగంగా మంగళవారం జగిత్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా గత సంవత్సరం 18 వేల రూపాయల వేతనం ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పటికి అమలు చేయలేదని. టీఏ. డీఏలు కూడా ఇవ్వడం లేదని అన్నారు. ఐసిడిఎస్ ను నిర్వీర్యం చేసే పిఎం శ్రీ పథకాన్ని పూర్తిగా రద్దు చేయాలని, ఈ నిధులను ఐసిడిఎస్ కు కేటాయించాలని అన్నారు. మొబైల్ అంగన్వాడీ సెంటర్ను రద్దు చేసి, ఐసిడిఎస్ సేవలను పాత పద్ధతిలోనే కొనసాగించాలని, అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్కు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ, గుజరాత్ హైకోర్టు తీర్పు ప్రకారం పర్మినెంట్ చేయాలని పిఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. రిటైర్డ్ మెంట్ అయిన వారికి తక్షణమే బెన్ఫిట్స్ జీ.వో జారీ చేయాలని. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యూటీ ఇవ్వాలి, పర్మినెంట్ చేయాలని కోరారు. వెంటనే అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామినేషన్ మెటీరియల్ పంపిణీ

రాయికల్ ప్రభాతవార్త:



రాయికల్ మండలం లోని మూట పెల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు మాజీ సర్పంచ్ మండ రమేష్ గారు ఎగ్జామ్ ప్యాడ్స్ మరియు కంపాస్ బాక్స్ మరియు ఇతర ఎగ్జామినేషన్ మెటీరియల్ అందజేయడం జరిగింది ఈ సందర్భంగా విద్యార్థులు కష్టపడి చదివి ఫైనల్ ఎగ్జామ్స్ లో మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు మరియు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరడం జరిగింది తాజా మాజీ సర్పంచ్ బెక్కం తిరుపతి గారు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ఉన్నత చదువులు చదివి మంచి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని మిగిలిన విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని ఈ పోటీ ప్రపంచంలో కష్టపడి విభిన్న రంగాలలో రాణించాలని తమదైన ముద్ర వేయాలని కోరారు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ వనిత మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని మంచి పౌరులుగా ఎదగాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొల్లి శ్రీనివాస్ ఉపాధ్యాయులు ముక్కెర శేఖర్ చందు సుజాత రాజ్ కిరణ్ జాన్ రాజు అంజు బేగం ప్రియాంక తదితరులు పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## నర్సింగాపూర్ పాఠశాల అటెండర్ విధుల నుండి తొలగింపు

చందుర్తి, ప్రభాతవార్త:

చందుర్తి మండలం నర్సింగాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలో సర్వీస్ పర్సన్‌గా( అటెండర్ గా) పని చేస్తున్న బండి రాకేష్ ను విధుల నుంచి తొలగించినట్లు చందుర్తి మండల విద్యాధికారి వినయ్ కుమార్ తెలిపారు, రాకేష్ పదోతరగతి విద్యార్థులతో కలిసి ఎవరూలేని సమయంలో పాఠశాల ఆవరణలో మద్యం సేవిస్తూ విద్యార్థులను దురలవాట్లకు పురిగొల్పుతున్న విషయం జిల్లా విద్యాశాఖాధికారి జనార్దన్ రావు దృష్టికి వెళ్లడంతో జిల్లా విద్యాధికారి ఆదేశాల మేరకు అటెండర్ రాకేష్ ను విధుల నుంచి తొలగించినట్లు మండల విద్యాధికారి తెలిపారు.

## నేరాలు నివారణ చట్టాలపై శిక్షణ తరగతులు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండల ఐకేపీ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం రోజున గ్రామ సమాఖ్య అసిస్టెంట్ లకు గ్రామ సమాఖ్య అధ్యక్షురాళ్లకు మానవ అక్రమ రవాణా లైంగిక వ్యాపారం సైబర్ ఆధారిత అక్రమ రవాణా వంటి అంశాలపై ఎలా బయట పడాలి మోసపోకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అలాంటి నేరాలకు ఎలాంటి చట్టాలు ఉన్నాయి వాటికి విధించే శిక్షలపై ఒక్కరోజు అవగాహన కార్యక్రమం నిర్వహించారు గ్రామీణా పేదరిక నిర్మూలన సంస్థ హైదరాబాద్ ప్రజ్వల సంస్థ సహకారంతో గ్రామాల్లో ఐకేపీ వి.ఓ.ఏ.ల ద్వారా మానవ అక్రమ రవాణా ఎలా అరికట్టవచ్చు అనే అంశంపై లోతైన అవగాహన మహిళలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించడం నేరాలను అరికట్టడంలో సహాయ సహకారాలు అందించాలానే అంశంతో ముందుకు వెళ్లడం జరుగుతుందని గ్రామ స్థాయిలో గ్రామ సమాఖ్యలు వి.ఓ.ఏ.లు పోలీస్ విభాగం చైల్డ్ లైన్ సఖి సెంటర్ లాంటి వారితో కలిసి పనిచేసి బాధితులకు రక్షి ంచేందుకు ముందుకు వెళ్లడం జరుగుతుందిసఖి సెంటర్ జిల్లా కేసు సహాయకురాలు ఏ.శారమానవ అక్రమ రవాణా లైంగిక అక్రమ రవాణా భాదితురాలిపై లైంగిక అక్రమ రవాణా ప్రభావం సైబర్ ఆధారిత మానవ అక్రమ రవాణా తదితర అంశాలు ఎలా జరుగుతున్నాయి, వాటిని ఎలా అరికట్టాలి ఎలా ఎదుర్కోవాలి అనే అంశాలు బాధితులకు, వారి కుటుంబాలకు ఎలాంటి న్యాయం చేకుర్చుబడతాయి చట్టాలు ఎలా ఉన్నాయి ఎలాంటి శిక్షలు అమలు అవుతాయి అనే అంశాలు వివరించడం జరిగింది అనంతరం జిల్లా లీడ్ బ్యాంక్ కౌన్సిలర్ మధుసూదన్ మాట్లాడుతూ సైబర్ నేరాలు దాని ద్వారా అక్రమ రవాణా విదేశాల మోజులో ఆశ కల్పించి మనుషులను అమ్మి మోసం ఏ విదంగా జరుగున్నాయి వాటి నుండి ఎలా జాగ్రత్తగా ఉండాలి అనే అంశాలను తెలియజేశారు డిపియం వనజ మాట్లాడుతూ గ్రామ స్థాయిలో ప్రతి ఒక్కరికి ఇట్టి విషయాలు తెలియజేసి అవగాహన కల్పించాలని అన్నారు ఈ కార్యక్రమంలోడిపియం వనజ ఎపియం వి.గంగాధర్ సఖి సెంటర్ నిర్వాహకులు శారద భాగ్యలక్ష్మి సి.సి.లు పి.గంగారాం బి.రవీందర్ బి. మరియా పి.విద్యాసాగర్ జి.శ్రీనివాస్ రెండు మండలాల అధ్యక్షురాళ్లు యం.సత్తవ్వ డి.గంగభావని సిబ్బంది పద్మ, అశోక్ రెండు మండలాల్లోని అన్ని గ్రామాల గ్రామ సమాఖ్య అధ్యక్షురాళ్లు వి.ఓ.ఏ లు హాజరయ్యారు

## కండ్లపల్లి మోడల్ స్కూల్‌ను సందర్శించిన ఎస్సీఈఆర్టీ మానిటరింగ్ టీం

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ గ్రామం కండ్లపల్లిలో మంగళవారం రోజున ఎస్సీఈఆర్టీ స్టేట్ మానిటరింగ్ టీం ఎస్ సి ఆర్ టి ఫ్యాకల్టీ డాక్టర్ జగన్మోహన్ సెక్టోరియల్ ఆఫీసర్ రాజేష్ ఆధ్వర్యంలో కండ్లపల్లి మోడల్ స్కూల్ ను సందర్శించారు పాఠశాలలో జరుగుతున్న వివిధ కార్యక్రమాలను రోజువారి రికార్డులను పరిశీలించి ఉపాధ్యాయ బృందంతో పలువిషయాలు చర్చించి సంతృప్తి వ్యక్తం చేశారు

## విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాందించాలి

చందుర్తి మార్చి : 18 ప్రభాతవార్త:

పదవ తరగతి లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాందించాలని ప్రధానోపాధ్యాయులు శరత్ అన్నారు. మండలంలోని మల్యాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు స్వామి వివేకానంద సేవా సమితి సభ్యులు పరీక్ష సామాగ్రి ప్యాడ్స్, స్కేలు, పెన్నులు మంగళవారం పంపిణీ చేసారు. ఈ సందర్భంగా శరత్ చంద్ర మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత ఆశయంతో పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. సేవా సమితి గ్రూప్ సభ్యులు మాట్లాడుతూ ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, గ్రామానికి ఉన్నతమైన పేరు ప్రఖ్యాతలు తీసుకరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివేకానంద సేవ సమితి సభ్యులు పత్తిపాక శ్రీనివాస్, కొడకంటి గంగాధర్, లోకొజు సతీష్, దురిశెట్టి రాజు, పంచెరుపుల దివ్య సాగర్, పాటి సుధాకర్, గొల్లపెల్లి సాయికృష్ణ, మూడపల్లి ముఖేష్, మోతుకుపెల్లి మధు, పత్తిపాక మల్లయ్య, గుర్రం నరెందర్, ఉపధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాస పథకం సద్వినియోగం చేసుకోవాలి

**కాంగ్రేస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు**

మెట్ పల్లి ,ప్రభాతవార్త:



నియోజకవర్గ పరిధిలోని అర్హులైన నిరుద్యోగ యువత రాజీవ్ యువ వికాస పథకం సద్విని యోగం చేసుకోవాలని కాంగ్రేస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంఛార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు. పట్టణంలోని జువ్వాడి భవన్ లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో నర్సిం గరావు మాట్లాడుతూ.. కాంగ్రేస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించడం కోసం రాజీవ్ యువ వికాస పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించిందిని, ఈ పథకం కింద ఎస్సి, ఎస్టీ, బీసి వర్గాలకు చెందిన నిరుద్యోగ యువతకు ఆయా కార్పొరేషన్ ల ద్వారా సబ్సిడీ రుణాలను అందజేయనుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 5 లక్షల మందికి రుణాలు ఇవ్వడానికి ప్రభుత్వం రూ. 6 వేల కోట్లను మంజూరు చేసిందని, ఒక్కరికి గరిష్టంగా రూ. 3 లక్షలను ఇవ్వనుందన్నారు. ఈ నెల 17 నుంచి ఏప్రిల్ 5 వరకు దరఖాస్తు చేసుకో వాలని, గత బీ ఆర్ ఎస్ ప్రభుత్వం కార్పొరేషన్ లకు ఎటువంటి నిధులు ఇవ్వకుండా వాటిని పూర్తిగా నిర్వీర్యం చేసిందని, దీనివల్ల యువత ఉపాధి అవకాశాలు పొందలేకపోయారని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం వీటికి పూర్వ వైభవం తీసుకరావడానికి కృషి చేస్తోందని అన్నారు. ఇందులో భాగంగానే ప్రభుత్వం రాజీవ్ యువ వికాసంకు శ్రీకారం చుట్టిందని, ఈ పథకం అమలు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలియచేశారు.

# అసెంబ్లీ ముట్టడికి రైతుల పిలుపు

మెట్ పల్లి,ప్రభాతవార్త:



ఈ నెల 24న నిర్వహించనున్న రైతన్నల చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రైతు ఐక్య వేదిక రాష్ట్ర నాయకులు పన్నాల తిరుపతిరెడ్డి, జగిత్యాల జిల్లా అధ్యక్షులు నల్ల రమేష్ రెడ్డి పిలుపునిచ్చారు. మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ లో మంగళవారం రైతులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నల్ల రమేష్ రెడ్డి రాష్ట్ర నాయకులు పన్నాల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ.. రైతు ప్రభుత్వం అంటూ మాటలు చెబుతూ అధికారంలోకి వచ్చాక వ్యవసాయాన్ని నిర్వీర్యం చేసిన ప్రభుత్వ వైఖరికి నిరసనగా,రైతాంగం ఎదుర్కొంటున్న పసుపు కు మద్దతు ధర పదిహేను వేలు రూపాయలు కొనుగోలు చేయాలని,వందశాతం రుణమాఫీ అమలు,రైతు భరోసా అమలు లాంటి రైతాంగం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పరిష్కారానికై పార్టీలకతీతంగా రైతులు చలో అసెంబ్లీ ముట్టడిలో పాల్గొన్నాలని పిలుపునిచ్చారు. ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలన్న డిమాండ్‌తో ఈనెల 24న చలో అసెంబ్లీ నిర్వహించేందుకు సన్నద్ధమవు తున్నామని, ఇప్పటికే బ్యాంకుల ముందు, ప్రభుత్వ ఆఫీసుల ముందు ధర్నాలు చేస్తున్నా ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేకపోవడంతో ఆగ్రహించిన రుణమాఫీ కాని రైతులు నేను సైతం అంటూ ఎవరికివారు నడుం బిగించి పంట పండించడమే కాదు తాము తలుచుకుంటే ప్రభుత్వ మెడలు వంచగలమని నిరూపించడానికి రాజధాని వేదికగా మరో పోరాటానికి సిద్ధమై రైతులకు ఇచ్చిన హామీలను హామీలులో జాప్యానికి నిరసనగా ఏకమవుతున్నామని రైతు నాయకులు పేర్కొన్నారు. గ్రామాలు, మండలాలు, జిల్లాల వారీగా రైతులంతా ఏకమై పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొనాలని,కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీపై రైతులకు ఇచ్చిన మాట తప్పిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. అసెంబ్లీ సమావేశం జరుగుతున్న నేపథ్యంలో రుణమాఫీపై నిర్ణయం తీసుకొనేలా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు రైతులంతా తరలిరావాలని కోరారు. తమ పోరాటానికి అన్ని కుల,రైతు సంఘాలు మద్దతు తెలపాలని కోరారు.ఎక్కడికక్కడ గ్రామాల వారీగా రుణమాఫీ కాని రైతులు నిత్యం ఏదో ఒకచోట నిరసన వ్యక్తం చేస్తూనే ఉన్నారని, ఎన్నికల సమయంలో ఎలాంటి షరతులు లేకుండా రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతులకు హామీ ఇచ్చారని,కానీ కఠిన నిబంధనలు, షరతులతో అర్హులైన రైతుల సంఖ్యలో కోత పెట్టారనిప్రభుత్వం పేర్కొన్న అన్ని అర్హతలు ఉన్న రైతుల్లో చాలామందికి ఇంకా మాఫీ కాలేదన్నారు.ఈ కార్యక్రమంలో చేరకు ఉత్పత్తి దారుల సంఘం అధ్యక్షులు మామిడి నారాయణరెడ్డి,ఉపాధ్యక్షులు పాపన్న,మురళీధర్ రెడ్డి, కొట్టాల మోహన్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# వేములవాడలో కాంగ్రెస్ శ్రేణుల సంబురాలు

వేములవాడ, ప్రభాతవార్త.



బిసిలకు 42శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ అసెంబ్లీలో బిల్లు ఆమోదం తెలపడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ వేములవాడ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పట్టణంలో గురువారం సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలోల ఇచ్చిన మాట ప్రకారం 22శాతంగా ఉన్న బిసిల రిజర్వేషన్లను 42శాతంకు పెంచడం జరిగిందని, అలాగే కేంద్రం కూడా బిసి రిజర్వేషన్‌కు మద్ధతు తెలపాలని కోరారు. దీనికి సహకరించిన సిఎం రేవంత్ రెడ్డికి, మంత్రి పొన్నం ప్రభాకర్‌కు, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, సాగర వెంకటస్వామి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, నాయకులు కూరగాయల కొమురయ్య, బింగి మహేష్, ఇప్పపూల అజయ్, అన్నారం శ్రీనివాస్, పుల్కం రాజు, నాగుల రాము, వస్తాది కృష్ణ, కోలకాని రాజు, కొక్కుల రాజు తదితరులున్నారు.

# మహిళా పట్ల అసభ్యంగా ప్రవర్తించిన కేసులో నిందితునికి 7 రోజుల జైలు శిక్ష

**15,000/ వేల రూపాయలు జరిమానా**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:కొడిమ్యాల పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన ఆడువాల నాగరాజు అనే వ్యక్తి ఒంటరిగా ఉన్న మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించడంతో పాటు బెదిరింపులకు గురి చేసినందుకు నిందితుని పై 2017 సంవత్సరంలో అప్పటి ఎస్సై కిరణ్ కుమార్ కేసు నమోదు చేయగా మంగళవారం నిందితునికి ఏడు రోజుల జైలు శిక్ష 15 వేల రూపాయల జరిమాన విధిస్తూ జిల్లా జడ్జి నీలిమ తీర్పునిచ్చారు.

# సహకార విద్యుత్ బహిరంగ విచారణ

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో సహకార విద్యుత్ సంస్థ బహిరంగ విచారణ మంగళవారం పద్మనాయక కల్యాణ మండపంలో టీజీఈఆర్సి చైర్మన్ జస్టిస్ నాగార్జున అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సహకార విద్యుత్ సంస్థ వినియోగదారులు సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. ఎక్కువగా విద్యుత్ లో వోల్టేజ్ వల్ల రైతుల మోటార్లు కాలిపోవడం జరుగుతుందని వివరించారు. సహకార సంస్థ నాణ్యమైన విద్యుత్ అందించకపోవడంతో పాటు వినియోదారుల పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తుందని తెలిపారు. బకాయి ఉన్నవారిపట్ల కొందరికి ఒక న్యాయం మరికొందరికి మరొక న్యాయం అన్న చందనంగా వ్యవహరిస్తుందన్నారు. విద్యుత్ స్తంభాల కోసం 2017 లో సెస్ సంస్థకు రెండు స్తంభాల కోసం బిల్లు చెల్లించిన ఇప్పటివరకు స్తంభాలు ఇవ్వకుండానే రికార్డులో మాత్రం సెస్ సంస్థ నుండి సంబంధించిన సామాను ఇచ్చినట్లుగా ఉన్నది కానీ ఇప్పటివరకు రైతుకు స్తంభాలు రాలేదు మళ్లీ స్తంభాల కోసం అడిగితే సంస్థకు డబ్బులు చెల్లించాలని అన్నారని తెలిపారు. రైస్ మిల్ ఇండస్ట్రీల కు అధిక భారం సెస్ సంస్థ మోపుతుందని తెలిపారు. సిరిసిల్ల పట్టణంలో పద్మశాలి కుటీర పరిశ్రమలు నాణ్యమైన విద్యుత్ 10 హెచ్పి వరకు ఉచితంగా అందించాలని కోరారు. సెస్ సంస్థను కాపాడి వినియోగ దారులకు న్యాయం చేయాలని కోరారు. ఈ బహిరంగ విచారణలో సెస్ చైర్మన్ చిక్కల రామారావు, వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, సెస్ కార్యవర్గ సభ్యులు వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



## భగీరథ నీటి సమస్య తీర్చాలని వినతి

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త :



పట్టణంలో నీటి సమస్య తీవ్రత పెరుగుతుందని మంగళవారం మునిసిపల్ కమిషనర్ కు నీటి సమస్యను పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. మిషన్ భగీరథ నల్లాలకు మోటర్లను బిగించడం వలన నీటి సమస్య లు ఏర్పడుతున్నాయని ఈ వేసవి కాలం మొదలైనప్పటి నుంచి మెట్పల్లి పలు ప్రాంతంలో మిషన్ భగీరథ నల్లాల ద్వారా గతంలో లాగా నీరు సరిగా రావడం లేదు దీంతో కుటుంబాలకు నీరు సరిపోవడం లేదు కొంతమంది మిషన్ భగీరథ నల్లాలకు మోటర్లను బిగించడం వలన నీటి సమస్యలు ఏర్పడుతున్నాయి ఇట్లాగే నీటి సమస్యలు కొనసాగితే ఏప్రిల్ మే నెలలో స్కూళ్ల నుంచి విద్యార్థులు ఇంటికి రావడం వల్ల నీటి వినియోగం ఎక్కువగా పెరుగుతాయి కాబట్టి మున్సిపల్ అధికారులు మరియుమిషన్ భగీరథ అధికారులు నల్లాలకు మోటార్లు ఎవరు బిగించిన వారిపై చర్యలు తీసుకోవాలని మెట్పల్లి పట్టణ ప్రజలకు మిషన్ భగీరథ నీటి సమస్యలు తీర్చగలరని కోరరు అట్లాగే నీటి సమస్యల కోసం మున్సిపల్ ఆధ్వర్యంలో ఫిర్యాదుల బాక్స్ ను ఏర్పాటు చేయలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోరుమంతుల సురేందర్, కుర్మా దేవయ్య, సొమిడి మహేందర్, తిరుపతి పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్యకర్తలకు ఆరోగ్య పరీక్ష

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త:



మున్సిపల్ కమిషనర్ టి మోహన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులకు అవగాహన సదస్సు నిర్వహించి హెల్త్ చెకప్ చేసిరు మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల హెల్త్ చెకప్ చేయించడం జరుగుతుందని తెలిపారు పారిశుద్ధ్య కార్మికులు ఆరోగ్యంగా ఉండాలని పారిశుద్ధ్య పని ఎంత ముఖ్యమో ఆరోగ్యం కూడా అంతే ముఖ్యమని ఎండల తీవ్రత పెరుగుతున్నందువలన పరిశుద్ధ కార్యక్రమాలకు ఇలాంటి ఇబ్బందులు కలగకుండా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించడం జరిగింది అని తెలిపారు ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్,ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్,అశోక్, వైద్యులు డాక్టర్ వాణి యు పి హెచ్ సి,ఏ అశోక్,డి పవన్ కుమార్, బి అనూష, బి శారద, లాస్య, శంకర్, రాజేష్, రవి,రాజమణి పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు

## జిల్లా సేవాదల్ అధ్యక్షుడిగా సురేష్ గౌడ్

మెట్ పల్లి, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవా దళ్ అధ్యక్షుడిగా నాయిని సురేష్ గౌడ్ ను మంగళవారం నియామకం అయ్యాడు.ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ..జిల్లా అద్యక్షుడిగా తన వంతుగా బాధ్యతలు నిర్వహిస్తామని,పార్టీ పటిష్ఠతకు కృషి చేస్తానని అన్నారు. తన నియామకానికి కృషి చేసిన టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మిద్దేలా జితేందర్,విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జువ్వాడి నర్సింగరావు, జువ్వాడి కృష్ణారావు, సేవ దళ్ పార్లమెంట్ ఇంచార్జ్ శ్రీగద్దె నరహరి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# సిరిసిల్ల వార్త

# బిసి ల పట్ల ప్రభుత్వం సాహసోపేత నిర్ణయం

### 42 శాతం బీసీలకు వాటా కల్పిస్తూ అసెంబ్లీలో ప్రభుత్వ తీర్మాణం

*ఇల్లంతకుంట, ,మార్చి 18 ప్రభాతవార్త :*

కాంగ్రెస్ ప్రభుత్వం వెనుకబడిన కులాల పక్షపాతి అని మాజీ ఎంపిపి గుడిసే అయిలయ్య పేర్కొన్నారు. మండల కేంద్రములో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. అసెంబ్లీలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ, ఏకగ్రీవంగా తీర్మాణం చేసిన గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ పార్టీ తరఫున మరియు ఇల్లంతకుంట మండల బిసి కుల సంఘాల నాయకుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. దేశంలోనే ఎక్కడ లేని విధంగా మొట్టమొదటిసారిగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ తీర్మాణం చేయడం, ఒక చారిత్రాక ఘట్టమని ఆయన కొనియాడారు. బీసీలందరూ సంఘటితంగా ఉండి ఉద్యమించినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. మాట ఇచ్చి మడమ తప్పకుండా నెరవేర్చినందుకు రేవంత్ రెడ్డికి అదేవిధంగా, బీసీ బిల్లు అసెంబ్లీలో ప్రవేశపెట్టిన గౌరవనీయులు బీసీల గొంతుక మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ కి



,స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో బీసిమహాసభ జిల్లాఅధ్యక్షుడు కూనబోయిన బాలరాజు, తీగల పుష్పలత నాగయ్య గౌడ్ ,ఒగ్గు రమేష్, కాతమల్లేశం, గొడుగు నరసయ్య ,ముత్యంఅమర్, యాస తిరుపతి , జంగిటి కొమురయ్య, గుండ వెంకన్న,గంగాధర కిష్టయ్య, బత్తిని నారాయణ, దోమ్మాటి సంతోష్, సార నారాయణ, రాములు, పర్శురాం, మల్లేశం, పర్స అయిలయ్య, వోల్లాల రమేష్, కీసరి కనుకయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాలువ నిర్మాణానికి ప్రభుత్వ అనుమతి తీరనున్న సాగునీటి కష్టాలు

### 3.19 కోట్లు మంజూరుకు నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ హామీ

*ఇల్లంతకుంట,మార్చి 18 ప్రభాతవార్త :*

మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామ రైతుల సాగునీటి కష్టాలు ఇక తీరనున్నాయి.కాలువ నిర్మాణ పనులు చేపట్టేందుకు ప్రభుత్వం అనుమతి లభించింది. ఇందుకు పెద్దలింగాపూర్ గ్రామ రైతుల సాగునీటి సమస్య తీర్చడానికి వెంటనే కాలువ నిర్మాణం చేపట్టాలని, ఇందుకు అసరమైన నిధులు మంజూరు చేయాలని కోరుతూ మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మంగళవారం రాష్ట్ర సాగునీటి పారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డికి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పెద్దలింగాపూర్ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, కాలువ నిర్మాణ ఆవశ్యకతతోపాటు గత ప్రభుత్వంలో అసంపూర్తిగా ఉన్న పనులను మంత్రికి వివరించారు. సమస్యలు ఆసాంతం విన్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ పెద్దలింగాపూర్ లో సాగునీటి కాలవ నిర్మాణానికి భూమి కేటాయింపుతోపాటు కాలువ నిర్మాణం పూర్తి కోసం రూ.3.19 కోట్ల రూపాయలు మంజూరు ఆమోదం తెలిపారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని పెద్దలింగాపూర్ కాలువ నిర్మాణానికి నిధుల మంజూరుకు



హామీ ఇచ్చిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ధన్యవాదాలు తెలిపారు. త్వరలోనే కాలువ పనులు ప్రారంభిస్తామని అన్నారు. గత పాలకుల నిరక్ష ్యంల్లి వల్ల రైతులు దీక్ష చేయాల్సిన పరిస్థితి నెలకొందన్నారు.ఇప్పటి కైనా రైతులు అర్థం చేసుకోవాలని కోరారు.

# బి సి రిజర్వేషన్ బిల్లు ఆమోద సంబరాలు

*వీర్నపల్లి ,మార్చి 18 ప్రభాతవార్త :*



మండల కేంద్రంలో మంగళవారం రోజు కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు భూత శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రస్తుతం జరుగుతున్నా అసెంబ్లీ సమావేశాల్లో బి సి రిజర్వేషన్ బిల్లు ఏకగ్రీవ తీర్మానంతో ఆమోదం పొందిన సందర్భంగా మండల కేంద్రంలోని అమరవీరుల స్తూపం అంబేద్కర్ విగ్రహం వద్ద మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు టపాసులు పేల్చి సంబరాలు జరిపారు ఏ ఎం సి చైర్మన్ రాములు నాయక్, వైస్ చైర్మన్ లెంకల లక్మన్, గ్రామ శాఖ అధ్యక్షులు చంద్రమోళి, లచ్చిరాం, రవీందర్, నందగిరి శ్రీనివాస్,దేశారాజు కుమార్, సంతోష్ నాయక్,జోగుల మంజుల కాంతయ్య,నక్క శ్రీనివాస్,బొంగు తిరుపతి, ప్రకాష్ నాయక్,భూక్యా సంతోష్ నాయక్,భూక్యా సంతోష్ నాయక్, దార్ల తిరుపతి, జంగం మహేందర్,గంగాధరి సంజీవ్,ఉన్నారు

# ఎమ్మార్పీఎస్ నాయకుల నిరసన

*దీగంభీరావుపేట, ,మార్చి 18 ప్రభాతవార్త :*

:ఏబిసిడి వర్గీకరణ పై రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న నిరక్ష ్య ధోరణికి నిరసనగా ఎమ్మార్పీఎస్ నాయకులు మంగళవారం గంభీరావుపేట మండల కేంద్రంలో నిరసన దీక్ష నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయం ఎదుట గల ప్రధాన రహదారిపై దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల శాఖ అధ్యక్షులు బరుకుటం తిరుపతి మాట్లాడుతూ వర్గీకరణ చట్టాన్ని ఆమోదించే వరకు ఎటువంటి ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు చేపట్టరాదని కోరారు. భారత అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు తగిన న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. నిరక్ష ్యంల్లి వహించకుండా ప్రభుత్వము ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు నరేష్ వర్మ, పరుశురాములు, ప్రవీణ్, పరుశరాములు, దేవేందర్, ప్రవీణులతోపాటు పలువురు పాల్గొన్నారు.



42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ బిల్లు ప్రవేశ పెట్టడం జరిగిందని, దానిని ఆమోదించడానికి హర్షిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రులకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మచ్చ శ్రీనివాస్, శ్రీకాంత్ గౌడ్, ఇటుకలమహేందర్, పరుశురాములు గౌడ్, భైరినేని రాము,జూపల్లి రాజేశ్వరరావు,గణేష్, ప్రశాంత్ ,పరశురాములు, యోగి,సుద్దాల శ్రీనివాస్ గౌడ్, కర్ణాకర్ గౌడ్, మోర లక్షీ ్మరాజం, గడ్డం మధుకర్, పెద్దూరి తిరుపతి తదితరులు



# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

*తంగళ్ళపల్లి,మార్చి 18 ప్రభాతవార్త :*

.తంగళ్ళపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ప్రకటించడానికి హర్షిస్తూ మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు కావటి మల్లేశం ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ కుమార్,ఏఎంసీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగ్ గౌడ్ హాజరై కాంగ్రెస్ నాయకులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా కామరెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ ప్రకారం బీసీలకు రిజర్వేషన్ ప్రకటిస్తామని తెలిపారని అన్నారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా కుల గణన చేపట్టి బీసీల శాతాన్ని తెలంగాణ రాష్ట్రంలో ప్రకటించిందని వెల్లడించారు.నిన్నటి రోజు అసెంబ్లీ సమావేశాలలో బీసీలకు

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన దీక్షలు

*ముస్తాబాద్ ,మార్చి 18 ప్రభాతవార్త :*



ముస్తాబాద్ మండలం లో గ్రామపంచాయతీ ముందు ఎస్సీ వర్గీకరణ చట్టం ప్రభుత్వ అమలు చేసే వరకు గ్రూప్ 1, గ్రూప్ 2 , గ్రూప్ 3 నాతో పాటు అన్ని రకాల ఉద్యోగ ఫలితాలను నిలిపివేయాలని ముస్తాబాద్ ఎమ్మార్పీఎస్ నాయకులు మంగళవారం నిరసన దీక్ష చేపట్టారు మందకృష్ణ మాదిగ చేపట్టిన ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే అమలు చేసే వరకు ఎటువంటి ఉద్యోగ ఫలితాలను భర్తీ చేయవద్దని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మినుప రాజమల్లు , పెంట హరికృష్ణ , మనిగారి శ్రీకాంత్ , మినుప ప్రశాంత్ కుమార్ , గాలిగాని చత్రపతి , పెద్ది గారి శ్రీనివాస్ , కొమ్మాటి రాజమల్లు అశోక్ రాజయ్య లచ్చయ్యపాల్గొన్నారు.

# వేసవిలో మంచినీటి సరఫరా కు తక్షణ చర్యలు చేపడుతాం

*వీర్నపల్లి ,మార్చి 18 ప్రభాతవార్త :*

మండల ప్రజలకు వేసవిలో ప్రతి రోజు త్రాగునీరు అందేవిదంగా చూస్తామని మంచినీటి అవసరం ఎక్కువగా ఉన్న చోట వేరే వ్యక్తుల నుండి బోర్ పంపు సెట్లను లీజుకు తీసుకోని ప్రతి ఇంటికి మంచినీటి సరఫరా చేస్తామని మండల కేంద్రంలో అవసరం ఉన్న చోట కొత్తగా బోర్ వేసి ప్రజలకు వేసవికాలంలో దాహర్తి తీర్చే విదంగా మంచి నీటిని సరపర చేస్తామని మండల ఎంపిడిఓ వాజిద్ అన్నారు



మంగళవారం రోజు మండల కేంద్రంలోని మంచినిటి నిల్వ చేసే ట్యాంక్ వద్ద గత కొంత కాలంగా బోర్ లో నీళ్లు ఉండి ఉపయోగం లేని మోటార్ స్టాటర్ ను తక్షణమే మండల సెస్ డైరెక్టర్ తో కలసి సెస్ ఏ ఇ తో మాట్లాడి ప్రజలకు ఉపయోగం లోకి వచ్చేలా చేశారు కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ మాడుగుల మల్లేశం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లెంకల లక్ష ్మన్,పంచాయతీ సెక్రటరీ తిరుపతి,సిబ్బంది ఉన్నారు

# మానేరు కుడి కాలువను పరిశీలించిన ఈఈ అమరేందర్ రెడ్డి

*ముస్తాబాద్ ,మార్చి 18 ప్రభాతవార్త :*

ముస్తాబాద్ మండల కేంద్రంలో ఎగువ మానేరు కుడి కాలువ పై నిర్మాణం చేస్తున్న సిసి రోడ్డు పనులు కొద్ది రోజుల క్రితం ఆ ప్రాంత రైతులు కాలువ నుండి ఐదు ఫీట్లు వదిలి సీసీ రోడ్డు వెయ్యాలని కలెక్టర్ ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేయగా అట్టి సీసీ నిలుపుదల చేశారు మంగళవారం ఈఈ అమరేందర్ రెడ్డి డిఈ రవికుమార్ కాల్వపై పోసిన సిసి రోడ్డును పరిశీలించి కాల్వ నుండి 5 ఫీట్లు వదిలి సీసీ వేసుకునేల చూడాలని ఇరిగేషన్ డిఈ ఎఈ వర్క్ ఇన్స్పెక్టర్ తెలిపారు. పంచాయతి రాజ్ ఏఈ కి ఐదు ఫీట్లు వదిలి సిసి వేయాలని ఆదేశాలు చేస్తామని ఇరిగేషన్ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు డిఈ రవికుమార్ వర్క్ ఇన్స్పెక్టర్ రాజు. రైతులు మీసా శంకర్. దేవరాములు. తదితరులు పాల్గొన్నారు.



# పర్యావరణ పరిరక్షణలో పిచ్చుకల పాత్ర కీలకం కలెక్టర్ పమేలా సత్పతి

## జీవవైవిద్యం నేటి తక్షణావసరం

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో మంగళవారం నిర్వహించిన ప్రపంచ పిచ్చుకల దినం 2025 కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నేడు జీవవైవిద్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణలో, జీవవైవిద్యం కాపాడడంలో పిచ్చుకల పాత్ర కీలకమని, పిచ్చుకలు పర్యావరణానికి స్నేహితులుగా ఉపయోగపడుతూ మానవులకు ఎంతో మేలు చేస్తున్నాయని తెలిపారు. కేవలం పిచ్చుకలనే కాదు మనతోపాటు ప్రకృతిలోని అన్ని జీవరాశులను రక్షి ంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పెద్ద ప్రాణులు చిన్న ప్రాణులు అనే అంతరం లేకుండా అన్ని ప్రాణులను కాపాడుకోవడమే అసలైన మూల సూత్రంగా కార్యక్రమాలను చేపట్టుకోవాలని తెలిపారు. దీంతో విద్యార్థుల్లో ప్రతి ప్రాణిని కాపాడుకోవాలనే భావన పెంపొందుతుందని తెలిపారు. పిచ్చుకలు ఐకమత్యంగా ఉంటూ మనుషులకు గొప్ప సందేశాన్ని అందిస్తున్నాయని అన్నారు. పిచ్చుకల వంటి తదితర జీవులు లార్వాలను తిని జీవవైవిద్యానికి తోడ్పడుతూ ఆహార గొలుసు సమతుల్యంగా ఉండడానికి మూలం ఈ ప్రకృతిలోని చిన్న జీవులని వారన్నారు. చిన్నప్పటినుండే విద్యార్థులకు పర్యావరణ స్పృహ కలిగించాలని ఉపాధ్యాయులను కోరారు. విద్యార్థులు తయారు చేసిన పోస్టర్, చిత్రలేఖనం ఆకట్టుకున్నాయని, అధిక సంఖ్యలో పిచ్చుక గూళ్ళ తయారీని చేసి వారిలో ఉన్న సృజనాత్మకతను బయటకు తీయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సహకరించిన పాఠశాల ఉపాధ్యాయులని అభినందించారు. అనంతరం అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ మనిషి స్వార్థాన్ని తగ్గించుకోవాలని, చిన్న చిన్న ప్రాణులను సైతం కాపాడుకొని వాటి ద్వారా పర్యావరణ పరిరక్షణ చేసుకుంటూ దేశ సుస్థిరాభివృద్ధికి పాటుపడాలని సూచించారు. ప్రకృతిని కాపాడితే అది మనలను రక్షి స్తుందని



వారు తెలిపారు. సైన్స్ అధికారి చాడ జయపాల్ రెడ్డి మాట్లాడుతూ చిత్రలేఖనం, పోస్టర్ తయారీ, పిచ్చుక గూళ్ళ తయారీ పోటీలకు వివిధ పాఠశాలల నుండి 201 మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమం 10వ తరగతి పరీక్షల దృష్ట్యా మార్చి 20 కి బదులు మంగళవారం నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్టోరల్ అధికారులు కర్ర అశోక్ రెడ్డి, మిల్కూరి శ్రీనివాస్, గాజుల రవీందర్, కె.ఎస్.



అనంతాచార్య, వంతడ్పుల ఆంజనేయులు, డాక్టర్ దివ్య తదితరులు

## ఉద్యోగులు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

ఉద్యోగులు ప్రభుత్వం అందిస్తున్న శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని, తద్వారా నైపుణ్య అభివృద్ధిని పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కలెక్టరేట్లో నిర్వహిస్తున్న డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం పరిధిలోని ప్రాంతీయ శిక్షణ కేంద్రాన్ని ఆధునికరించారు. ఆధునికరించిన ఈ ప్రాంతీయ శిక్షణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉద్యోగులకు రోజువారి కార్యకలాపాల్లో ఉపయోగపడే ఆధునిక అంశాలను శిక్షణలో చేర్చాలని అన్నారు. నోటింగ్, డ్రాఫ్టింగ్, కమ్యూనికేషన్ స్కిల్స్, పెన్షన్ రూల్స్ తదితర అంశాలపై శిక్షణ ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వ నియమ నిబంధనలు ప్రతి ఉద్యోగికి తెలిసి ఉండాలన్నారు. కొంతమందిని ఎంపిక చేసి ప్రభుత్వ అవసరాలకు ఉపయోగపడే వీడియో ఎడిటింగ్, ఫోటోషాప్ వంటి వాటిపై శిక్షణ ఇవ్వాలని సూచించారు. కరీంనగర్ ట్రైనింగ్ సెంటర్ కి పెద్దపల్లి, జగిత్యాల జిల్లాల నుండి కూడా ఉద్యోగులు శిక్షణకు హాజరవుతున్నందున అంతర్గత ఫిర్యాదుల కమిటీ గురించి వారికి అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా యూత్ కోఆర్డినేటర్ రాంబాబు, ఏవో సుధాకర్ పాల్గొన్నారు.



## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు,పంపిణీ

శంకరపట్నం, ప్రభాతవాశ్తం

శంకరపట్నం మండలం కేశవపట్నం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మరియు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల(కేజీబీవీస్) పదవ తరగతి చదువుతున్నా విద్యార్థిని, విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు,విద్యార్థులకు ఉపయోగపడే పలు వస్తువులు మానకొండూర్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ షారుఖ్, ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్ హాజరై విద్యార్థులకు ప్యాడులు,పెన్నులు, పెన్సిల్, అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చదువుతోనే బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవచ్చని విద్యతో పాటు అన్ని రంగాల్లో విద్యార్థులు రాణించాలని 10వ తరగతితోనే భవిష్యత్ కు తొలిమెట్టని అన్నారు.అదే విధంగా పదవ తరగతి లో 100!! ఉత్తీర్ణత సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో శంకరపట్నం మండల కాంగ్రెస్ అధ్యక్షులు గోపగోని బస్వయ్య గౌడ్ నాయకులు తిరుపతి,హిసమోద్దీన్,సదానందం,అజయ్, ప్రశాంత్, అభిద్,ఆరిఫ్,రాజు, అయాన్,వీరయ్య,తదితరులు. పాల్గొన్నారు.



## కొత్తపల్లి పోలీసుస్టేషన్ తనిఖీ చేసిన సిపి గౌస్ ఆలం

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

కమీషనరేట్ పరిధిలోని కొత్తపల్లి పోలీస్ స్టేషన్ ను మంగళవారం కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం ఆకస్మిక తనిఖీ చేసారు. పోలీసు స్టేషన్ ఆవరణలో పలు కేసుల్లో పట్టుబడి స్వాదీనంలో ఉన్న వాహనాల వివరాలు అడిగారు. పోలీస్ స్టేషన్ లో హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడారు. వారికి కేటాయించబడిన విధులు అడిగి తెలుసుకున్నారు. సరైన పద్ధతిలో రికార్డుల నిర్వహణ, నమోదైన కేసుల వివరాలు సిసిటిఎన్ఎస్ లో పొందుపరచాలన్నారు. పెండింగ్ కేసులపై సమీక్ష చేసారు. వాటికి గల కారణాలు తెలుసుకున్నారు. త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. అర్బన్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టి గ్రామాల వారీగా పోలీసు స్టేషన్ పరిధిలోని అన్నీ గ్రామాలకు పోలీసు అధికారులను కేటాయించాలని ఆదేశించారు. నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు పలు సూచనలు చేసారు. పోలీసు స్టేషన్ లో అన్ని రకాల విధులను సక్రమంగా నేర్చుకోవాలన్నారు. రికార్డ్ నిర్వహణ, సీసీటీఎన్ఎస్, రిసెప్షను, కోర్టు డ్యూటీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, బీట్, పెట్రోలింగ్, సమన్లు మొదలుగు విధులను సీనియర్ల ద్వారా తెలుసుకోవాలన్నారు. నిజాయితీ, క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరని తెలిపారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి పోలీస్ స్టేషన్ ఎస్. హెచ్.ఓ. ప్రోబెషనరీ ఐపీఎస్ వసుంధర ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త

## వేగురుపల్లి వెళ్లే ప్రధాన రహదారి నిర్మాణం చేపట్టాలి..

### తాహసిల్దార్ కు బిజెపి నేతల వినతి పత్రం..

మానకొండూర్, ప్రభాతవార్త :

మండలంలోని వేగురుపల్లి నుండి మానకొండూరు వరకు గల ప్రధాన రహదారి నిర్మాణం చేపట్టాలని బిజెపి మండల అధ్యక్షుడు కంది రాజిరెడ్డి



ఆధ్వర్యంలో మానకొండూరు తాహసిల్దార్ రాజేశ్వరికి వినతి పత్రం మంగళ వారం అందజేశారు. ఈ సందర్భంగా కంది రాజి రెడ్డి మాట్లాడుతూ.. వేగురుపల్లి నుండి మానకొండూరు వరకు గల ప్రధాన రహదారి పూర్తిగా గుంతలుగా ఏర్పడడంతో ప్రయాణికులు, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గతంలో బిఆర్ఎస్, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను పట్టించుకోవడంలేదని ఆరోపించారు. ప్రభుత్వం రోడ్డు నిర్మాణం చేపట్టాలని వినతిపత్రంలో కోరారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## సిపిని కలిసిన జైలు పర్యవేక్షణాధికారి

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:



కరీంనగర్ పోలీస్ కమీషనర్ గా భాధ్యతలు తీసుకున్న గౌస్ ఆలం ఐపీఎస్ ని కరీంనగర్ జైలు సూపరింటెండెంట్ జి . విజయ డేని మంగళవారం కమీషనరేట్ కేంద్రంలోని పోలీసు కమీషనర్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. జైలు సూపరింటెండెంట్ వెంట జైలర్ రమేష్ వున్నారు.

## సిపిని కలిసిన మున్సిపల్ కమిషనర్

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:



కరీంనగర్ పోలీస్ కమీషనర్ గా భాధ్యతలు తీసుకున్న గౌస్ ఆలంను కరీంనగర్ మున్సిపల్ కమీషనర్ చాహత్ బాజ్ పాయి ఐ.ఏ.ఎస్. మంగళవారం కమీషనరేట్ కేంద్రంలోని పోలీసు కమీషనర్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.

# గ్రంథలయాలు పోటీ పరీక్షలకు ఉపయోగపడే విధంగా కృషి చేస్తున్నాం..

# హుజూరాబాద్ వార్త



## కాంగ్రెస్ నేత ఒడితల ప్రణవ్

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ, యువతి, యువకులకు చేయుతను అందిస్తున్నదని, గ్రంథలయాలు యువత పోటీ పరీక్షలకు ఉపయోగపడే మాదిరిగా పూర్తి స్థాయిలో తీర్చిదిద్దుతామని కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేషం, హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్‌లు అన్నారు. మంగళవారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణంలోని గ్రంథలయాన్ని స్థానిక కాగ్రెస్ పార్టీ నేతలతో వారు సందరి ్శంచి, వసతులపై నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత ప్రణవ్ మాట్లాడుతూ 1994లో మాజీ ఎంపి ఒడితల (సింగాపూర్) రాజేశ్వర్‌రావు చేతుల మీదుగా ప్రారంభమైన గ్రంథలయాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. అసెంబ్లీలో మీడియా పాయింట్ వేదికగా అరోపణలు చేసిన పాడి క!శిక్ వార్డు మెంబర్‌కు ఎక్కువ... ఎమ్మెల్యేకు తక్కువగా ఉందని, హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధిపై కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి పెడితే చిల్లర రాజకీయాలు చేస్తున్నారని ప్రణవ్ కౌశిక్‌రెడ్డి తీరుపై మండిపడ్డారు. స్థాయి గురించి మాట్లాడే కౌశిక్‌రెడ్డి నీ స్థాయి ఎంటో తెలుసుకోవాలని, సొంత ఇమేజ్‌తో ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి అయ్యారని, అది గమనించాలని ప్రణవ్ హితవు పిలికారు. ఇదే కౌశిక్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు కేసిఆర్ గురించి ఏమన్నాడో సామాజిక మాద్యమాల్లో ఇంకా ఉన్నాయని, వాటిని గుర్తు చేసుకోవాలని, కాంగ్రెస్ పార్టీ సొనియాగాంధీ తెలంగాణ రాష్ట్ర ఇవ్వకపోతే కేసిఆర్ ముఖ్యమంత్రి అయ్యేవాడా..? అని కౌశిక్‌రెడ్డిని ప్రణవ్ సూటిగా ప్రశ్నించారు. ఇంకోసారి ఇలాంటి చిల్లర మాటలు మాట్లాడితే కమలాపూర్‌లో పట్టిన గతే హుజురాబాద్ నియోజకవర్గం మొత్తం పడుతుందని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. గతంలో

ఎమ్మెల్సీగా, ప్రభుత్వం విప్‌గా ఉన్న కౌశిక్‌రెడ్డి హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి వెయ్యికోట్ల నిధులు ఎందుకు తీసుకురాలేదని ప్రశ్నించారు. ప్రభుత్వంలో ఉన్నప్పుడు పనిచేయడం తెలియక.. చేసేవారి మీద నిందలు వేస్తున్నాడని, అసెంబ్లీ సాక్షిగా పచ్చి అబద్దాలు అడుతున్నాడని ప్రణవ్ అన్నారు. జర్నలిస్టుల గురించి కౌశిక్‌రెడ్డి మాట్లాడితే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంటుందని, గతంలో హుజురాబాద్‌లో రిపోర్టర్‌ను బూతులు తిడుతూ, కొట్టిన వీడియోలు, రైతులను, అధికారులను అన్న మాటలు సామాజిక మాద్యమాల్లో ఇంకా ఉన్నాయని కౌశిక్‌రెడ్డి వ్యవహారశైలి జర్నలిస్టు సంఘాలకు తెలుసునని ప్రణవ్ అన్నారు. అభివృద్ధిపై సోయిలేని కౌశిక్‌రెడ్డి కనీసం హుజురాబాద్ నియోజకవర్గ ప్రజల గురించి కూడా ఆలోచించడంలేదని, సకాలంలో పంచాల్సిన సిఎంఆర్‌ఎఫ్,

కళ్యాణలక్ష్మి చెక్కులను ఒక్కరోజు ముందు పంచితే లబ్దిదారులు ఇబ్బంది పడుతున్నారని ప్రణవ్ అన్నారు. పేద ప్రజల కోసం ప్రభుత్వం, మేము ఆలోచిస్తే.. తన రాజకీయ లబ్దికోసం పేద, ప్రజలను ఇబ్బంది పెడుతున్నాడని, ఇది ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ప్రజలను ఇబ్బంది పెట్టే పనులు చేస్తే.. చూస్తూ ఊరుకోబోమని కాంగ్రెస్ నేత ప్రణవ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొలిపాక శంకర్, స్వామిరెడ్డి, ఇమ్రాన్, గోపాల్‌రావులతో పాటు పలువురు కాం గ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## ఛలో ఢిల్లీ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన ప్రణవ్

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా స్ఫూర్తి ప్రధాత డా. బిఆర్ అంబేద్కర్ ఫొటోను కరెన్సీ నోట్ల పై ముద్రించాలని మార్చి 26న ఢిల్లీలో వందలాది కళాకారులచే ధూం ధాం కార్యక్రమం అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు జేరిపోతుల పరుశురాం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని ద్రావిడ సాహిత్య సాంస్క ృతిక కళా మండలి వ్యవస్థాపక అధ్యక్షులు



రామంచ భరత్ అన్నారు. ఈ వాల్ పోస్టర్ ని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ప్రణవ్ బాబు ని తప్పకుండా రావాలని ఆహ్వానించామని రామంచ భరత్ తెలిపారు. ఈ సందర్భంగా రామంచ భరత్ మాట్లాడుతూ కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్రించినప్పుడే మన రాజ్యాంగాన్ని గౌరవించినట్టు, ఆత్మగౌరవం వర్ధిల్లుతుందని, ఈ అంశంపై పార్లమెంట్ లో మాట్లాడి కరెన్సీనోట్లపై ముద్రించుటకు కృషి చేయాలని, మార్చి 10 నుండి జరుగు పార్లమెంటు సమావేశాల్లో రాజ్యసభ సభ్యులు, పార్లమెంట్ సభ్యులు మాట్లాడి కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని కోరారు. మార్చి 26న జరుగు ధూం ధాం సభకు రాజ్యసభ పార్లమెంటు సభ్యులు, రాజకీయ పార్టీల అధ్యక్షులు పాల్గొనాలని అయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు వేల్పుల ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ అధ్యక్షులు కిరణ్, హుజురాబాద్ మున్సిపల్ మాజీ చైర్మన్ వడ్లూరి విజయ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు సుగుణాకర్ రెడ్డి, మిడిదొడ్డి శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎర్ర ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

## ఎంజెపి గురుకుల పాఠశాలలో ఎన్‌సిసి రిక్రూట్‌మెంట్ డ్రైవ్

### -- ఎన్‌సిసి, విద్యార్థులలో క్రమశిక్షణను ప్రేరేపిస్తుంది

**కమలాపూర్, ప్రభాత వార్త:**

పాఠశాల స్థాయిలో ఎన్‌సిసిలో చేరడం విద్యార్థులకు క్రమశిక్షణ, ఐక్యతను అభివృద్ధి చేయడంలో సహాయపడుతుందని ఎన్‌సిసి హవల్దార్ కుమార్, డిజి హవల్దార్ దీపక్ వాఘ్ పేర్కొన్నారు. మంగళవారం పదో బెటాలియన్ తెలంగాణ కమాండింగ్ అధికారి లెఫ్టినెంట్ కల్నల్ రామదురై అదేశాల మేరకు కమలాపూర్ లోని మహాత్మ జ్యోతిబాపూలే బిసి సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో 8వ తరగతి విద్యార్థుల కోసం వివిధ పరీక్షలు నిర్వహించారు. ఈ ఎన్‌సిసి ప్రవేశాల కోసం 120 మంది విద్యార్థులు పాల్గొనగా 25 మంది విద్యార్థులు వివిధ ఎంపిక పరీక్షలను క్లియర్ చేసిన తరువాత ఎంపిక చేయబడ్డారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ టి. రవిందర్ మాట్లాడుతూ ఎన్‌సిసిలో చేరడం విద్యార్థులకు మానసిక, శారీరక బలాన్ని పెంపొందించడానికి సహాయపడుతుందన్నారు. విద్య, ఉపాధి, పోలీసు నియామకాలకు ఎన్‌సిసి సర్టిఫికేట్ ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమానికి పాఠశాల సిబ్బంది హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బాలుర గురుకుల పాఠశాల ఏటిపి మంగ, డిడబ్ల్యూ సరితా బాయి, ఏఎన్ఓ ఎస్. విజయ్ కుమార్, ఉపాధ్యాయులు, ఎన్‌సిసి విద్యార్థులు పాల్గొన్నారు.



## సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం, ఎమ్మెల్యే సత్యం ఫ్లెక్సీకి పాలాభిషేకం

**బోయినిపల్లి, ప్రభాత వార్త:**

బోయినిపల్లి మండలం నీలోజిపల్లి గ్రామంలో వైకుంఠధామం నందు సిసి రోడ్డుకు 10 లక్షల రూపాయలు విడుదల చేసినందుకు సిఎం రేవంత్ రెడ్డి, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, చొప్పదండి నియోజకవర్గ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేసి అనంతరం భూమి పూజ చేసి కొబ్బరికాయలు కొట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ అధ్యక్షులు కూస రవీందర్ మాట్లాడుతూ.... గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారం ఉన్నప్పుడు ఎన్నిసార్లు సిసి రోడ్డు గురించి ఎవరికి చెప్పిన పట్టించుకున్న పాపాన పోలేదని, వర్షాకాలం వస్తే ఎవరైనా చనిపోతే వైకుంఠ ధామంకు రావాలంటే గ్రామ ప్రజలు బురదలోనే జారుకుంటూ చాలా ఇబ్బంది పడుతుంటూ వచ్చేవారని అన్నారు. వైకుంఠ ధామం, సిసి రోడ్డుకు మా నీలోజిపల్లి గ్రామ ప్రజల పక్షాన మేము వెళ్లి అడగగానే వెంటనే స్పందించి బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం స్పందించి వెంటనే 10 లక్షల నిధులు సిసి రోడ్డు కొరకు అమలు చేసినందుకు నీలోజిపల్లి గ్రామ ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ అనుముల హరికృష్ణ, నాగుల వంశీ గౌడ్, కొనుకటి అంజిరెడ్డి, కూస తిరుపతి, గూడా అంజిరెడ్డి, నాగభూషణం, వింతల మహేందర్, మాంజేటి శ్రీనివాస్, గూడ శ్రీనివాస్ రెడ్డి, కదిరే నాగరాజు, ఊరడి రాజశేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ అధికారిని నిలదీసిన కూలీలు

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో ఉపాధి హామీ అధికారి, టెక్నికల్ అసిస్టెంట్ ను ఆ గ్రామ కూలీలు మంగళవారం నిలదీశారు. ఉపాధి పనుల పర్యవేక్షణకు విచ్చేసిన ఆ మహిళా అధికారిని కూలీలు గత సంవత్సరం పని చేసిన కూలీ డబ్బులు తమ ఖాతాల్లో జమ కావడం లేదని పంచాయతి కార్యదర్శి సుష్మా సమక్షంలోనే వాగ్వాదానికి దిగారు. అంతే కాకుండా గ్రామంలో ఒక ప్రాంతంలో పనిచేస్తే, మాస్టర్ కోసం వేరే ప్రాంతంలో పనిచేస్తున్నట్లు ఫొటోలు తీయాలంటున్నారని కూలీలు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా చేసిన పనికి డబ్బులు జమ చేయించాలని ఆ అధికారికి విన్నవించారు.



## జడ్‌పిహెచ్‌ఎస్ పోతిరెడ్డిపల్లి విద్యార్థికి కలెక్టర్ ప్రశంస

**వీణవంక, ప్రభాత వార్త:**

అంతర్జాతీయ పిచ్చుకల దినోత్సవం పురస్కరించుకొని జీవ వైవిధ్యంలో భాగంగా పిచ్చుకల సంరక్షణ కోసం విద్యార్థులకు చిత్ర లేఖనం, పిచ్చుక గూడు నిర్మాణంతో పాటు వివిధ అంశాలలో సృజనాత్మక పోటీలు జిల్లా కేంద్రంలో మంగళవారం నిర్వహించారు. అందులో భాగంగా వీణవంక మండలంలోని పోతిరెడ్డిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి దుర్గం ప్రహర్ష తన సైన్స్ ఉపాధ్యాయుడు నాత రాజేష్ మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పిచ్చుక గూడు తయారీలో విద్యార్థి ప్రతిభను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నివేదిత విద్యార్థి ప్రహర్షను అభినందించారు.



# ప్రతి రైతు కూలీకి అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**మక్కాన్‌సింగ్ సేవా సమితి అధ్యక్షురాలు మనాలీ ఠాకూర్**

గోదావరిఖని, ప్రభాతవార్త:

ప్రతి రైతు కూలీకి కాంగ్రెస్ ప్రభుత్వం, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ అండగా ఉంటారని మక్కాన్‌సింగ్ సేవా సమితి అధ్యక్షురాలు మనాలీ ఠాకూర్ అన్నారు. వ్యవసాయ పనులు ప్రారంభం అవుతున్న సందర్భంగా మంగళవారం పాలకుర్తి మండలంలోని పుట్నూర్, కుక్కలగూడూర్ గ్రామాల్లో మహిళా రైతు కూలీలతో కలిసి వరి నాట్లు వేసి వారితో మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ యాసంగి పంటలో కూడా రైతులు పండిరచిన సన్నాలకు ప్రభుత్వం బోనస్ ఇవ్వనుందని తెలిపారు. ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం దశల వారిగా అమలు చేసిందని అన్నారు. త్వరలోనే రామగుండం నియోజక వర్గంలోని అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ప్రారంభిస్తామని, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కోసం కానీ, బిల్లుల కోసం కానీ దళారులను ఆశ్రయించవద్దని, పూర్తి పారదర్శకంగా అవినీతి లేకుండా లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం తిరుపతి, పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ



అధ్యక్షులు, తక్కలపల్లి మాజీ సర్పంచ్ ముక్కెర శ్రీనివాస్, జయ్యారం మాజీ ఎంపిటిసి రమేష్, నాయకులు తోట ప్రశాంత్, శ్రావణ్, శ్రీకాంత్, రాజు, అంజి, సాయి, మల్లేష్ తదితరులున్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని ఎన్‌సిఓఎ క్లబ్‌లో ఆర్జీ 1, 2, 3, ఎఎల్‌పి నాలుగు ఏరియాల లేడీస్ క్లబ్‌ల ఆద్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్‌వి. సూర్య నారాయణ సతీమణి మాలతి సూర్యనారాయణ, డైరెక్టర్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్, పా కె.వెంకటేశ్వర్లు సతీమణి విజయలక్ష్మి ౖ వెంకటే శ్వర్లు హాజరయ్యారు. అదేవిధంగా జిఎంల సతీమణులు వనజా వెంకటయ్య, అనిత లలిత్ కుమార్, అలివేణి సుధాకర రావు, లక్ష్మి ౖ నాగేశ్వర రావు, లలితా గుప్తా, వాణి శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతి థులను ఘనంగా సన్మానించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా మహిళలు అన్ని రం గాల్లో రాణిస్తూ ఎన్నో విజయాలను సాధిస్తున్నారని, సింగరేణి సంస్థలో ఉద్యోగుల భార్యలుగా మన పాత్ర ఎంతో కీలకమైనదని అన్నారు. మహిళలు అన్నీ రంగాలల్లో రాణిస్తూ ముందుకు వెళ్లుతున్నారని, తల్లిగా, చెల్లిగా, భార్యగా, స్నేహితురాలిగా కష్టాల సమయంలో ఆత్మీయ నేస్తంగా, ఉద్యోగ, వ్యాపారాలలో తమకు తామే సాటిగా దూసుకుపోతున్న మహిళ యొక్క గొప్పతనం ఎంత చెప్పినా తక్కువేనని, అటువంటి మహిళల గొప్పతనాన్ని చెప్పుకోవ టానికి మహిళా దినోత్సవం ఒక వేదిక అని అన్నారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఆర్జీ 1, 2, 3, ఎఎల్‌పిల ఏరియాల లేడీస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# సింగరేణి యాజమాన్యం నిరక్ష్యం సరికాదు

**సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి**

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణిని పురోభివృద్ధిలో పయనింపజేస్తున్న కార్మిక కుటుంబాలు నివసించే ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో యాజమాన్యం నిరక్ష ్యం ప్రదర్శించడం సరైంది కాదని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి అన్నారు. గోదావరిఖని పవర్ హౌస్ కాలనీ శివాలయం దగ్గర టి2 క్వార్టర్స్‌లో బస్తీ బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మిక కుటుంబాల నుంచి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా తుమ్మల రాజారెడ్డి మాట్లాడుతూ సింగరేణికి లాభాలు తీసుకు వస్తున్న కార్మిక కుటుంబాల పట్ల నిరక్ష ్యం మం చిది కాదని, యాజమాన్యం ఇప్పటికైనా కార్మిక కుటుంబాలు నివసిస్తున్న క్వార్టర్లను పూర్తి స్థాయి లో మరమ్మత్తులు చేయించాలని, త్రాగునీరు, డ్రైనేజీలు, రోడ్ల సమస్య వెంటనే పరిష్కరించాలని డిమాండ్



చేశారు. లేకపోతే కార్మిక కుటుంబ సభ్యులతో కలిసి ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ 1 కార్యదర్శి మెండే శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఆసరి మహేష్, నంది నారాయణ, శివరాంరెడ్డి, అన్నవేణి శంకర్, పి.సమ్మయ్య, జి.జనార్ధన్, టి.శ్రీనివాస్, ఇ.సాగర్, పి.శశి, టి.రాజు, కె.ఆది విష్ణు, డి.నగేష్, శ్రవణ్ తదితరులున్నారు.

# ఎమ్మెల్యే సాంబశివరావుకు కృతజ్ఞతలు తెలిపిన ఉద్యమకాలు

ఓదెల ప్రభాతవార్త:



తెలంగాణ అసెంబ్లీ సమావేశంలో మంగళవారం తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం కోసం కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరిన కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం కోసం కృషి చేయాలని అసెంబ్లీ సమావేశాలలో ప్రభుత్వాన్ని కోరిన కొత్తగూడెం ఎమ్మెల్యే సాంబశివరావుకు తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర ఫోరం తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపు తున్నామని రాష్ట్ర కన్వీనర్ గుండేటి ఐలయ్య యాదవ్ తెలిపారు ఎన్నికల్లో ఉద్యమకారులకు ఇచ్చిన హామీ త్వరగా ప్రారంభిస్తే బాగుంటుందని ఐలయ్య యాదవ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## 11వ గనిపై అవగాహన

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 11వ గని వద్ద ఆరోగ్య జాగ్రత్తలపై మంగళవారం ఉద్యోగులకు అవగాహన కల్పించారు. రామగుండం ఏరియా ఆసుపత్రి డివైసిఎంఓ డాక్టర్ కిరణ్ రాజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆరోగ్య అధికారి డాక్టర్ కె.పద్మ ఉద్యోగులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలలో ప్రొడక్షన్ ఇన్‌ఛార్జి ఎం.జాన్సన్, ఎస్ఓ ఎం.మల్లేష్, సంక్షేమాధికారి రవీందర్, ఎఐటియుసి ఫిట్ సెక్రటరీ నాయిని శంకర్ తదితరులున్నారు.

# పైలెట్ గ్రామంగా కొలనూర్ రెవెన్యూ గ్రామం ఎంపిక

**ప్రతి రైతుకు గుర్తింపు కార్డులు ఏవో భాస్కర్**

ఓదెల ప్రభాతవార్త:



రాష్ట్రంలో మొదటి విడతగా కేవలం 5 గ్రామాల్లో ప్రారంభంపైలట్ ప్రాజెక్ట్ కింద కొలనూర్ రెవెన్యూ గ్రామం సెలెక్ట్ అయిందని కేంద్ర ప్రభుత్వం అమలు పరిచే ఏ పథకానికి అయినా రైతు గుర్తింపు కార్డు తప్పనిసరి చేస్తూ ఈ కార్యక్రమాన్ని యుద్ధ ప్రాతిపాదికన రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందని అదేవిధంగాకేంద్ర ప్రభుత్వం ఇప్పటి వరకు 11 రాష్ట్రాల్లో రైతు గుర్తింపు కార్డులను చేసిందనిప్రతి రైతు అధార్ కార్డ్ మరియు భూమి పట్టా పుస్తకం తోపాటు సెల్ ఫోన్ తీసుకుని ఉదయం 9 గంటలకు కొలనూర్ రైతు వేదికకు రావాలని ఈ సమావేశానికి వ్యవసాయ కమిషనర్ కార్యాలయం, హైదరాబాద్ నుండి అధికారులు రావడం జరుగుతుందని భూమి ఉన్న ప్రతి రైతు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఈ రిజిస్ట్రేషన్ కార్యక్రమం గురువారం నుండి ప్రారంభం అవుతుంది మండల వ్యవసాయ అధికారి బి భాస్కర్ తెలిపారు

# పెద్దపల్లి వార్త

## 2వ డివిజన్‌లో సందర్శించిన సిపిఎం నాయకులు

గోదావరిఖని, ప్రభాతవార్త:



రామగుండం కార్పొరేషన్ 2వ డివిజన్ ఇందిరమ్మ కాలనీలో సిపిఎం పార్టీ 2వ డివిజన్ శాఖ ఆధ్వర్యంలో నాయకులు మంగళవారం సందర్శించి స్థానిక సమస్యలను ప్రజలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి గీట్ల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, రోడ్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ కాలనీలో దాదాపు 15 సంవత్సరాలుగా ప్రజలు మౌలిక వసతులు లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు వార్డులను సందర్శించి, స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఎన్టీపీసీ రామగుండం ఏరియా కమిటీ కార్యదర్శి ఎం.రామాచారి, జిల్లా కమిటీ సభ్యులు ఎన్.బిక్షపతి, నాయకులు టి.రవీందర్, అక్కపాక శంకర్ తదితరులున్నారు.

## శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంకు లక్ష రూపాయలు విరాళం అందజేత

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండల కేంద్రంలో మంగళవారం రోజున శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో గోశాల నిర్మాణం కు ఆలయ అభివృద్ధిలో భాగంగా ఆలయం ఆవరణలో నూతనంగా నిర్మించనున్న గోశాల నిర్మాణానికి జూల పల్లి గ్రామానికి చెందిన లోక సుగుణ లింగారెడ్డి (విశ్రాంత ఉపాధ్యాయులు) ఇటీవల జరిగిన భూమిపూజ కార్యక్రమంలో తన వంతుగా (1,00,000) ఒక లక్ష రూపాయలు దేవస్థాన బాధ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ధూళికట్ట జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో వీడ్కోలు వేడుక

ప్రభాతవార్త – ఎలిగేడు:



మండలం ధూళికట్ట జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మార్చి 21న జరిగే పదవ తరగతి పరీక్షలు రాసి పాఠశాల నుండి వెళ్తున్న విద్యార్థులకు మంగళవారం వీడ్కోలు వేడుక నిర్వహించారు విద్యార్థిని విద్యార్థులు ఆటపాట సాంస్కృతిక కార్యక్రమాలు పాల్గొని ఆకట్టుకున్నాయి పదవ తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు వీడ్కోలు వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# గత పదేళ్లలో సాగునీటిపై నిర్లక్ష్యం

పెండింగ్ పనులకు నిధులు కేటాయించండి

కుడి, ఎడమ కాలువల నిర్మాణం పూర్తి చేయాలి

కొండగట్టు ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయించాలి

డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

అసెంబ్లీలో ఎమ్మెల్యే మెడిపల్లి సత్యం



**చొప్పదండి ప్రభాతవార్త,** గత పదేళ్ల కాలంలో అప్పటి ప్రభుత్వం సాగునీటి పై నిర్లక్ష్యాన్ని వహించారని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అసెంబ్లీలో అన్నారు ఆయన మాట్లాడుతూ 2014 సంవత్సరానికి ముందు జలయజ్ఞం పేరుతో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు పనులు 90!! వరకు పూర్తి చేశారని 10!! వరకు పెండింగ్ ఉన్నాయని ఆ పెండింగ్ పనులను పూర్తిచేస్తే వేలాది ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉందని అన్నారు ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి నియోజకవర్గంలోని గంగాధర మండల పరిధిలోని నారాయణపూర్ రిజర్వాయర్ ను సందర్శించినప్పుడు పెండింగ్ పనులకు నిధులను విడుదల చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు నారాయణపూర్ రిజర్వాయర్ పెండింగ్ పనులను తక్షణమే పూర్తి చేయాలని కోరారు కుడి ఎడమ కాలువల నిర్మాణము పూర్తి అయితే చొప్పదండి నియోజకవర్గం సస్యశ్యామలం అవుతుందని అన్నారు ఉత్తర తెలంగాణలోని కొండగట్టు దేవాలయం అత్యంత ప్రసిద్ధమైన పుణ్యక్షేత్రమని ఆలయ అభివృద్ధికి గత మాజీ ముఖ్యమంత్రి సందర్శించినప్పుడు 500 కోట్ల నిధులను విడుదల చేస్తానని ప్రకటించి కనీసం ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదని అన్నారు ఆలయ అభివృద్ధికి తప్పకుండా నిధులు కేటాయించాలని తెలిపారు చొప్పదండి నియోజకవర్గం లో ఏ మండలంలో కూడా డిగ్రీ కళాశాల లేదని వచ్చే విద్యా సంవత్సరం నుండి డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని కోరారు నియోజకవర్గంలో గల్ఫ్ కార్మికులు ఎక్కువగా ఉన్నందున ఒక పరిశ్రమను ఏర్పాటు చేస్తే ఉపాధి అవకాశాలు మెరుగుపడి గల్ఫ్ కు వెళ్లడం తగ్గుతుందని అన్నారు పరిశీలించి నిధులను కేటాయించాలని అసెంబ్లీలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కోరారు.



## హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గా మంచి కట్ల కుమార్ ఎంపిక



**చొప్పదండి ప్రభాతవార్త,** చొప్పదండి పట్టణానికి చెందిన మంచిగట్ల కుమార్ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్గా ఎంపికయ్యారు ఈ మేరకు ప్రభుత్వం ప్రకటించిన ఉద్యోగ ఫలితాలలో ఆయన ఎంపి కయ్యారు ఆయన తండ్రి మంచి కట్ల విట్టల్ చొప్పదండి పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తా వద్ద ఫుట్వేర్ షాప్ నిర్వహిస్తూ జీవనోపాధి పొందుతున్నాడు కుమారుడిని కష్టపడి చదివించాడు తండ్రి ఆశయాలను వమ్ము చేయకుండా ఉద్యోగానికి ఎంపిక కావడంతో మాజీ జెడ్పిటిసి ఇప్పనపల్లి సాంబయ్య పద్మశాలి సంఘం అధ్యక్షులు దండ రాజయ్య నాయకులు దండ లింగన్న దూసరము దూస లక్ష్మీ ౹మనరసయ్య మునీందర్ క్యాతం పురుషోత్తం తదితరులు ప్రత్యేకంగా అభినందించారు

## ఘనంగా పది విద్యార్థులకు వీడ్కోలు

చొప్పదండి ప్రభాతవార్త,



మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ వైద్యుల రాజిరెడ్డి పాల్గొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల దశలో విద్యార్థుల స్నేహము చిరస్మరణీయం జీవితాంతం గుర్తుంటుందని తెలిపారు. పదవ తరగతి మొదటి మెట్టుగా భావిస్తూ వ్యక్తిగతంగా ఉన్నత శిఖరాలను అధిరో హించాలని తద్వారా కుటుంబం సమాజం అభివృద్ధి చెందుతుందని తెలియజేశారు. ప్రధానోపాధ్యాయులు మండల విద్యాధికారి శ్రీనివాస్ దీక్షి త్ మాట్లాడుతూ విద్యా సంవత్సరం ఆర్నకొండ ఉన్నత పాఠశాల విద్యార్థులు అనేక కాంపిటీషన్స్ లో జిల్లాస్థాయి రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనిపించినటు వంటి విద్యార్థులకు ఆ స్థాయికి తీసుకొచ్చినటువంటి ఉపాధ్యాయుల పనితీరు పట్ల హర్షం వెలిబుచ్చారు. ఇదే ఉత్సాహంలో పదవ తరగతిలో కూడా 100!! ఫలితాలను మెరుగైనటువంటి మార్పులను సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లక్ష ౹మణ్ కుమార్, రాజమోళి,హరిత, వెంకటేశ్వరరావు తదితరు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

చొప్పదండి ప్రభాతవార్త,



బీసీ రిజర్వేషన్లను పెంచుతూ అసెంబ్లీలో తీర్మానం చేయడంతో కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ చెప్పండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. చొప్పదండి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నిజానపురం చందు ఆద్వర్యం లో స్థానిక ఎన్టీఆర్ చౌరస్తా వద్ద సంబరాలను నిర్వహించి స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్య క్రమంలో చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్,ముద్దం తిరుపతి గౌడ్, వొల్లల కృష్ణ హరి, మునిగల చందు, గుర్రం రమేష్ గౌడ్, కడారి శంకర్ ,తోడేటి డేవిడ్, దుస కైలాసపతి, మావురాపు రాములు, దామెర విద్యాసాగర్ రెడ్డి, మారం శ్రీనివాస్, పెరుమండ్ల రవీందర్, ఈర్ల స్వామి, పెద్ది శ్రీనివాస్, చిలుక సంజీవ్, కొత్తపల్లి నవీన్ కుమార్, జక్కుల అనిల్ కుమార్, పత్తిపాక నరేష్,అనుమండ్ల సత్యం,బొడిగే తిరుపతి, చీకట్ల గంగారాజు,యామ తిరుపతి, గర్శకుర్తి సునీత, ఎస్కే మస్తాన్,చిల్ల సంతోష్, జహంగీర్, చాంద్ పాషా, పాషా, కనుమల రాజశేఖర్, భీమయ్య, సోమిడి శ్రీనివాస్, గడమల గంగారం, మచ్చ రమేష్, విజయప్రభ, రాజేందర్,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## పట్టణ ప్రజలు జాగ్రత్తలు పాటించాలి

ముస్సిపల్ కమిషనర్ నాగరాజు



**చొప్పదండి ప్రభాతవార్త,** చొప్పదండి పట్టణ ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని ముస్సిపల్ కమిషనర్ నాగరాజు తెలిపారు వేసవికాలంలో ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్నందున పట్టణవాసులు తప్పకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఎండలో వెళ్లకుండా జాగ్రత్తగా ఉంటే మంచిది అన్నారు అధిక ఉష్ణోగ్రతల వల్ల వేడి గాలులు విచి శరీరంలో నీటి శాతం కోల్పోవడంతో ప్రమాదాలు సంభవిస్తాయని తెలిపారు చల్లని ప్రదేశాలలో ఉండేందుకు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు రేకుల షెడ్డులలో నివసించే ప్రజలు వేడిమి తాగకుండా చర్యలు తీసుకోవాలన్నారు నీటిశాతాన్ని ఎక్కువగా తీసుకోవాలన్నారు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు రానున్న రోజుల్లో కూడా ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరిగే అవకాశం ఉందన్నారు భవన నిర్మాణ కార్మికులు 12 గంటల నుండి మూడు గంటల వరకు విరామ సమయం కేటాయించుకుంటే మంచిదని సూచించారు అందరూ ఆరోగ్యంగా ఉండాలని కోరారు

## బిసి నాయకుల సంబరాలు



**చొప్పదండి ప్రభాతవార్త,** బిసి రిజర్వేషన్లను 42 శాతం కు పెంచుతూ అసెంబ్లీలో తీర్మానం చేయడంతో బీసీ నాయకులు సంబరాలను జరుపుకున్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వములో రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ బీసీ లకు స్థానిక సంస్థల్లో, విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన రెండు బిల్లులకు ఆమోదం తెలపడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు మచ్చ రమేష్ ఆధ్వర్యంలో ఆర్నకొండ బస్టాండ్ వద్ద తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఏనుముల రేవంత్ రెడ్డి బీసీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు పొన్నంప్రభాకర్ గౌడ్ చొప్పదండి శాసన సభ్యులు డాక్టర్ శ్రీ మేడిపల్లి సత్యం చిత్ర పటానికి పాలాభిషేకం చేసి అనంతరం స్వీట్ల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గడమల్ల గంగారం. మార్కెట్ కమిటీ డైరెక్టర్ జక్కుల అనిల్. కాంగ్రెస్ పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు చిలుముల స్వప్న. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సోమిడి శ్రీనివాస్. పిట్ట కనకయ్య ఇరుకుల్ల సంతోష్. జక్కుల జనార్ధన్. గర్శకుర్తి సునీత. బండారి రమేష్. బూస అజయ్. గౌడ ఆనంద్. ఎనగందుల వెంకటేశం. దొంత శ్రీధర్. బొమ్మిడి శ్రీనివాస్. పిట్ట పరుశురాం. భూతగడ్డల అజయ్. పసుల అనిల్. తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు పెన్నుల పంపిణీ

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణంలోని హరికిషన్ ఇ ప్పనపల్లి జిల్లా పరిషత్ బాలురఉన్నత పాఠశాల జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో విద్యార్థులకు వెన్నులను పంపిణీ చేశారు ఈ మేరకు తెలంగాణ శ్రీనివాసల సేవా సంస్థ ఆధ్వర్యంలో చిలుకూరి బాలాజీ దేవాలయం ప్రధాన అర్చకులు సురేష్ ఆత్మారాం మహారాజ్ సంకల్పంతో సైనికుడికి గన్ విద్యార్థికి పెన్అనే నినాదంతో సమాజ సేవలో భాగంగా 100 మందికి ఒక్కొక్కరికి రెండు పెన్నుల చొప్పున 2 పెన్నుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జంగం శ్రీనివాస్ వైద్యుల రాజిరెడ్డి గోగులకొండ శ్రీనివాస్ మాడురి శ్రీనివాస్ నలుమాచు శ్రీనివాస్ సిరిపురం శ్రీనివాస్ బుర్ర శ్రీనివాస్ పెంటి శ్రీనివాస్ చిర్ర శ్రీనివాస్ పొన్నం శ్రీనివాస్ కొత్తూరు శ్రీనివాస్ మాచర్ల శ్రీనివాస్ కనకం శ్రీనివాస్ కట్ట శ్రీనివాస్ చిల్ల శ్రీనివాస్ బాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## నిజానపురం చందు ఔదార్యం

మండలంలోని పది విద్యార్థులకు ఫ్యాడ్లు పెన్నుల పంపిణీ

**చొప్పదండి ప్రభాతవార్త,** కాంగ్రెస్ పార్టీ చొప్పదండి పట్టణ శాఖ అధ్యక్షులు నిజానపురం చందు ఔదార్యాన్ని చాటుకున్నారు ఈ మేరకు మండలంలోని అన్ని పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు తన సొంత ఖర్చులతో ప్యాడ్లలను పెన్నులను పంపిణీ చేశారు పదోతరగతి వార్షిక పరీక్షలు ఈనెల 21 నుండి ప్రారంభం కావడంతో చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశాలతో నిజానపురం చందు 10 చదువుకునే విద్యార్థు లందరికీ ప్యాడ్లు లను పెన్నులను పంపిణీ చేశారు మంగళవారం హరికిషన్ ఇప్పనపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల బాలికల కళాశాల సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం పాఠశాల గీతా విద్యాలయం వీణదరి ఇంగ్లీష్ మీడియం పాఠశాల శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఎక్సెలెంట్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లిటిల్ ల్యాండ్ హై స్కూల్ లతోపాటు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఉన్న ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యారు ్థలకు పంపిణీ చేశారు ఈ సందర్భంగా నిజానపురం చందును పలువురు ప్రత్యేకంగా అభినందించారు



# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే బిసిలకు న్యాయం

**- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా**

**- బిసిలకు 42శాతం రిజర్వేషన్ల అమలు పట్ల సంబురాలు**

కొనరావుపేట, ప్రభాతవార్త.

కాంగ్రెస్ ప్రభుత్వంతోనే బిసిలకు న్యాయం జరిగిందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా అన్నారు. రాష్ట్ర అసెంబ్లీలో బిసిలకు 42శాతం రిజర్వేషన్లను అమలు చేసేందుకు బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందడం పట్ల కొనరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా సంబురాలను చేపట్టారు. ఈ సందర్భంగా బాణ సంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అసెంబ్లీలో అత్యంత ప్రతిష్టాత్మకంగా బిసి కుల గణన బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందడం చారిత్రాత్మకమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మెనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ఎఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో ఇచ్చిన మాట ప్రకారం దేశంలోనే మొదటి సారిగా కుల గణన నిర్వహించి, అసెంబ్లీలో 42శాతం బిసిలకు రిజర్వేషన్ల పెంపునకు బిల్లు ఆమోదడం చేయడం గొప్ప విషయమని, ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కచ్చకాయల



ఎల్లయ్య, మార్కెట్ డైరెక్టర్లు అంబాల లింబయ్య, ప్రభాకర్ రెడ్డి, బాశెట్టి నాగరాజు, అజీమ్ పాషా, వెంకన్న, మల్లారెడ్డి, మాజీ ఎంపిటిసి దేవరకొండ నరసింహచారి, నాయకులు రాస రవీందర్ రెడ్డి, బుర్ర రవీందర్, మానక సత్యం, దుర్ల నారాయణ, పెంతల శ్రీనివాస్, సదానందం, శ్రీధర్, రవీందర్ రెడ్డి తదితరులున్నారు.

# మాదిగ ఉప కులాలపై ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి లేదు

**- ఎస్సీ వర్గీకరణ తర్వాతనే గ్రూప్స్ పరీక్షలు నిర్వహించాలి**

వేములవాడ, ప్రభాతవార్త.



మాదిగ ఉప కులాలపై ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి లేదని ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకులు గుండా థామస్, ఎంఎస్‌పి రాష్ట్ర నాయకులు ఆవునూరి ప్రభాకర్ అన్నారు. ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షులు జింక శ్రీనివాస్ ఆధ్వర్యంలో వేములవాడ పట్టణంలో రిలే దీక్షలు గురువారం కొనసాగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వారం రోజుల నుంచి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిరసన రిలే దీక్షలు జరుగుతున్న, గ్రూప్ 1, 2, 3 ఉద్యోగ నియామక పత్రాలు విడుదల చేయొద్దని ఎస్సీ షెడ్యూల్ 59 కులాలకు ఎబిసిడి వర్గీకరణ సమాన వాటా కల్పించాలని రాష్ట్ర వ్యాప్తంగా నిరసన, ధర్నాలు చేస్తుంటే సిఎం పట్టించుకోకుండానే ప్రకటించారని అన్నారు. దీంతో సిఎంకు మాదిగ ఉప కులాలపై ఉన్న చిత్తశుద్ధి ఏంటో అర్థమవుతుందని అన్నారు. మాదిగ ఉప కులాలపై నిర్లక్ష్యం వహిస్తే గత ముఖ్యమంత్రికి పట్టిన గతే సిఎం రేవంత్ రెడ్డి సర్కార్‌కు పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ జిల్లా కన్వీనర్ ఎనగందుల బిక్షపతి, మండల ప్రధాన కార్యదర్శి దోమకొండ మహేందర్, ఉపాధ్యక్షులు పడిగ బాబు, సీనియర్ నాయకులు గుడిసె మనోజ్ కుమార్, బహుజన సేన నాయకులు జింక శ్రీధర్, ఎంఎస్‌పి మండల నాయకులు మ్యాకల బాబు, గుడిసె దేవానందం, నేదురి నారాయణ, తర్రె శంకరయ్య, మల్యాల శంకర్, లింగంపల్లి బాబు, సామల్ల ప్రతాప్, మల్యాల శ్రీనివాస్, గుడిసె అరుణ్ కుమార్, గసికంటి కల్యాణ్, దుమ్ము రమేష్, ఆవునూరి వెంకటేష్, పాండు తదితరులున్నారు.

# వేములవాడ అర్బన్ మండల బిజెపి నూతన కమిటీ నియామకం

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:

బీజేపీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని వేములవాడ అర్బన్ బిజెపి అధ్యక్షులు బుర్ర శేఖర్ గౌడ్ అన్నారు వేములవాడ అర్బన్ మండల నూతన కార్యవర్గాన్ని నియమిస్తూ మంగళవారంనూతన కమిటీకి నియామక పత్రాలు అందించారు అర్బన్ మండల బిజెపి ప్రధాన కార్యదర్శులు గా చంద్రగిరి ప్రశాంత్, నర్సింగోజు శంకర్,ఉపాధ్యక్షులుగా బిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జింక శ్రీనివాస్, తిప్పారవేని రాజు, ఎరుగొక్కుల రమేష్,కార్యదర్శులుగా రెడ్డవెని శ్రీనివాస్, సంజీవ్ రెడ్డి, చొక్కాల మధు, బూర శేఖర్,అధికార ప్రతినిదులు గా కర్రె పవన్, విశ్వనాథం శ్రీధర్ ,కోశాధికారి గా సోలంకి అరవింద్,కార్యవర్గ సభ్యులుగా బొల్లు తిరుపతి, తునికి అజయ్, గడ్డి ప్రశాంత్, ముద్దంగుల రవి, వేముల నాగరాజు,మహిళ మోర్చా అధ్యక్షురాలిగా ముదాం శిరీష శ్రీనివాస్ కిసాన్ మోర్చా అధ్యక్షుడు గాగొనె భాస్కర్,ఓబీసీ మోర్చా అధ్యక్షుడిగా కొమ్మనబోయిన సంతోష్ యాదవ్ ,దళిత మోర్చా అధ్యక్షుడు గా గంటమహేష్ ,యువ మోర్చా అధ్యక్షుడు నాంపల్లి అరవింద్ ,సోషల్ మీడియా కన్వీనర్ గా బియ్యల మధురావు లను నియమించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థలు ఎన్నికలలో బిజెపి పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని సూచించారు. రానున్న అసెంబ్లీ



ఎన్నికల్లో ఎంపీ బండి సంజయ్ సార్థ్యంలో తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేలా పనిచేయాలని సూచించారు. పార్టీలో కష్టపడ్డ వారికి గుర్తింపు ఇచ్చే పార్టీ బిజెపి పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో నూతనంగా నియామకమైన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# చందుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల సంబరాలు

చందుర్తి మార్చి 18 ప్రభాతవార్త :



కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ప్రకటించడం పట్ల చందుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళ వారం సంబరాలు జరిపారు,ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అసెంబ్లీలో 42శాతం బిసి ల రిజర్వేషన్ ల ను ప్రవేశపెట్టడం గొప్ప పరిణామం అన్నారు, రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం పనిచేస్తుందని అన్నారు, కామరెడ్డి డిక్లేషన్ సభలో రేవంత్ రెడ్డి చెప్పిన మాట ప్రకారం బీసీ డిక్లరేషన్ అమలు చేశారన్నారు, భారత జోడోయాత్రలో రాహుల్ గాంధీ మాట్లాడిన మాటలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం కులాలు వారిగా సర్వే చేపించి రాష్ట్రంలో బీసీలు ఎంత శాతం ఉన్నారో చెప్పడం జరిగిందన్నారు,. పభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను అసెంబ్లీలో మాట్లాడడానికి ఎమ్మెల్యేకు 15 నిమిషాల సమయం కేటాయించడం శుభపరిణామం అన్నారు, అసెంబ్లీలో బిసి రిజర్వేషన్ ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి, మంత్రులకు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం, మార్కెట్ డైరెక్టర్ లు. ఇందూరు మధు , ఈసరి శ్రీనివాస్, మర్రి కృష్ణ,శంకర్ నాయకులు పులి సత్యం, గొట్టే ప్రభాకర్, దారం చంద్రం, ఏగోలపు శ్రీనివాస్, బాణాల రవీందర్ రెడ్డి, దాసు, లక్ష్మణ్, రవి, అజయ్ ధర్మపురి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వేములవాడ వార్త



# విధుల్లో నిర్లక్ష్యం వహించవద్దు

**- డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ రజిత**

కొనరావుపేట, ప్రభాతవార్త.



వైద్య సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం వహించవద్దని డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ రజిత సూచించారు. కొనరావుపేట మండలంలోని ధర్మారం సబ్ సెంటర్‌ను డిఎంఅండ్ఎహెచ్‌ఓ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా రికార్డులను, పిహెచ్‌సి భవనాన్ని పరిశీలించి, తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అనారోగ్యంతో పిహెచ్‌సికి వచ్చే రోగుల పట్ల మర్యాదపూర్వకంగా మెదలడమే కాకుండా వారి ఆరోగ్య సమస్యను తెలుసుకొని సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు, మండల వైద్యాధికారి డాక్టర్ వేణు మాధవ్, పిహెచ్‌సి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పది ఫలితాలు మంచి జిపిఎ సాధించాలి

కొనరావుపేట, ప్రభాతవార్త.



కష్టపడి చదివి పరీక్షలు బాగా రాసి మంచి జిపిఎ సాధించాలని మాజీ సర్పంచ్ కెంద గంగాధర్ పదవ తరగతి విద్యార్థులకు సూచించారు. కొనరావుపేట మండలంలోని కొనరావుపేట జడ్పిహెచ్‌ఎస్, కొలనూర్, ధర్మారం, నిజామాబాద్, వట్టిమల్ల, మామిడిపల్లి జడ్పిహెచ్‌ఎస్‌తోపాటు మార్గదర్శి విద్యానికేతన్‌లోని పదవ తరగతి విద్యార్థులు 415 మందికి బావుసాయిపేట మాజీ సర్పంచ్ కెంద గంగాధర్ పరీక్ష ప్యాడ్లు, పెన్నులను అందజేసి, విద్యార్థులకు ప్రోత్సాహం ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరీక్షల పట్ల భయం వీడి, చక్కగా చదువుకొని నిర్భయంగా రాయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బద్ధి పోచమ్మకు బోనమెత్తిన భక్తులు

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన శ్రీ బద్ధి పోచమ్మ ఆలయానికి మంగళవారం భక్తులు పోటెత్తారు. అమ్మవారికి బోనాలు సమర్పించేందుకు క్యూలైన్లలో బోనాలు నెత్తిన పెట్టుకొని భక్తులు బారులు తీరారు. నైవేద్యం వండుకొని బోనం నెత్తిన పెట్టుకొని ఆట పాటలతో అమ్మవారి ఆలయానికి చేరుకొని భక్తులు బోనాలు సమర్పించుకున్నారు. బద్ధి పోచమ్మకు భక్తులు ఒడి బియ్యం, కల్లు శాఖ పెట్టి మొక్కులను తీర్చుకున్నారు. బద్ధి పోచమ్మ ఆలయంలో భక్తుల రద్దీ నేపథ్యంలో క్యూలైన్‌లను ఈవో పర్యవేక్షించారు. భక్తుల రద్దీతో బద్ధి పోచమ్మ ఆలయ ప్రాంగణాలు కిక్కిరిసిపోయాయి. అమ్మవారి దర్శనానికి 4గంటల సమయం పట్టింది.



మంథని వార్త



# వేములవాడలో సాంస్కృతిక యూనివర్శిటీ ఏర్పాటు చేయాలి

**- ధర్మాదాయ శాఖ సవరణ బిల్లుపై చర్చలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**వేములవాడ, ప్రభాతవార్త.**



వేములవాడ పట్టణంలో సాంస్కృతిక యూనివ ర్శిటీని ఏర్పాటు చేయాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం అసెంబ్లీలో దేవాదాయ ధర్మాదాయ శాఖ సవరణ బిల్లుపై చర్చలో ప్రభుత్వ విప్ మాట్లాడారు. 100 కోట్ల పైబడిన ఆలయాలను తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో బోర్డుగా మార్చాలని చెప్పడాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వేములవాడ రాజన్న ఆలయం, యాదగిరి గుట్ట నరసింహ స్వామి ఆలయాలు పెద్ద దేవాలయాలుగా విరాజిల్లుతున్నాయని తెలిపారు. దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర ఆలయ ఆదాయం 189 కోట్లుగా ఉంటుందని పేర్కొన్నారు. తిరుమల తిరుపతి దేవస్థాన తరహాలో రాజన్న ఆలయానికి ట్రస్ట్ బోర్డు ఏర్పాటు విషయమై క్యాబినేట్‌లో కూడా చర్చించడం జరిగిందని తెలిపారు. గత ప్రభుత్వం రంగు రంగుల బ్రోచర్లలో అభివృద్ధి చూపించింది తప్ప ఒక్క ఇటుక ఊడా కొత్తది పెట్టింది లేదని విమర్శించారు. పట్టణంలో 3వ బ్రిడ్జీ నిర్మాణం కాకున్న దానిపై కార్లు వెళ్లినట్లుగా రాజన్న భక్తులను, పట్టణ వాసులను మోసం చేశారని అన్నారు. గుడి చెరువును పూడ్చి కొత్తగా చెరువును తవ్వలేదని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత మళ్లీ పోయిన 20 కోట్ల విటిడిఏ నిధులను తిరిగి తెప్పించి బద్ది పోచమ్మ ఆలయం వద్ద పనులు ప్రారంభించడం జరిగిందని అన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సిఎంఓ అధికారులు, మూడు మార్లు శృంగేరి వెళ్లి పీఠాధిపతుల సలహాలు, సూచనలు తీసుకొని 77 కోట్లతో ఆలయ విస్తీర్ణకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన చేయడం జరిగిందని, 35 కోట్లతో అన్నప్రసాద సత్రానికి శంకుస్థాపన చేయడం జరిగిందని పేర్కొన్నారు. 47 కోట్లతో రోడ్డు వెడల్పు చేస్తామని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో శ్రీ వెంకటేశ్వర సాంస్కృతి యూనివర్శిటీ ఉండేదని, తెలంగాణ వచ్చాక యూనివర్శిటీ లేదని, వేములవాడ ప్రాంతంలో సంస్కృతిక యూనివర్శిటీ అంటే అన్ని రకాలుగా అనుకూలంగా ఉంటుందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలపై టిటిడి అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడి అమలులోకి తేవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో వేములవాడ ఆలయం నుంచి 1000 మీటర్ల వరకు 2 అంతస్తు భవనాల నిర్మాణం చేయకుండా జీవోను తీసుకు రావాడం జరిగిందని, దానిని సవరించాల్సిందిగా కోరారు.

# విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాందించాలి

**చందుర్తి మార్చి : 18 ప్రభాతవార్త:**



పదవ తరగతి లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాందించాలని ప్రధాన నోపాధ్యా యులు శరత్ అన్నారు. మండలంలోని మల్యాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు స్వామి వివేకానంద సేవ సమితి సభ్యులు పరీక్ష సామాగ్రి ప్యాడ్స్, స్కేలు,పెన్నులు మంగళ వారం పంపిణీ చేసారు. ఈ సందర్భంగా శరత్ చంద్ర మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత ఆశయంతో పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. సేవా సమితి గ్రూప్ సభ్యులు మాట్లాడుతూ ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, గ్రామానికి ఉన్నతమైన పేరు ప్రఖ్యాతులు తీసుకరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివేకానంద సేవ సమితి సభ్యులు పత్తిపాక శ్రీనివాస్, కొడకంటి గంగాధర్,లోకొజు సతీష్, దురిశెట్టి రాజు,పంచెరుపుల దివ్య సాగర్,పాటి సుధాకర్,గొల్లపెల్లి సాయికృష్ణ, మూడపల్లి ముఖేష్, మోతుకుపెల్లి మధు,పత్తిపాక మల్లయ్య, గుర్రం నరెందర్, ఉపధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# 42 శాతం రిజర్వేషన్లు పెంచటం స్వాగతిస్తున్నాం

**యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాజుల అజయ్ గౌడ్**

**కొడిమ్యాల, ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు స్థానిక సంస్థల్లో, విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ ప్రవేశపెట్టిన రెండు బిల్లులకు శాసన సభ ఆమోదం పొందడం పట్ల, రాజీవ్ యువ వికాసం పథకం ప్రారంభం పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ కొడిమ్యాల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ !! యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో టపాసులు కాల్చి, మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాజుల అజయ్ గౌడ్ మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ బిసి డిక్లరేషన్ సభలో ఇచ్చిన మాటకు కట్టుబడి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం అని ఈ బిల్లుల అమలులో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ది కీలక పాత్ర అని అన్నారు. అలాగే యూత్ డిక్లరేషన్ లో భాగంగా ఇచ్చిన హామీలకు కట్టుబడి రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రారంభించారని ఈ పథకం ద్వారా ఐదు లక్షల మంది నిరుద్యోగ యువతకు ఆరువేల కోట్ల రూపాయల ఆర్థిక రుణాలు అందజేయడం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న గొప్ప నిర్ణయం అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిలువేరి నారాయణ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాజుల అజయ్ గౌడ్, ఉపాధ్యక్షుడు లింగాల అజయ్, సీనియర్ నాయకుడు కొండూరి రాజేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వినోద్ రెడ్డి, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు మ్యాకల శ్రీకాంత్ యాదవ్, మాజీ ఎంపీటీసీలు చంద్రమోహన్ రెడ్డి, జమల్పూరి రాజేందర్, కొండగట్టు మాజీ డైరెక్టర్ గాజుల శంకర్ గౌడ్, మాజీ సర్పంచ్ పిట్టల శ్రీనివాస్, పట్టణ యూత్ అధ్యక్షుడు నరుకుల సాయికృష్ణ, యూత్ నాయకులు అంతడ్పుల జలంధర్, వడ్లకొండ దశరథం, ముమ్మడి స్వామి, మొగిలి నర్సయ్య, కప్పం మధు, పాశపు కిషన్ రెడ్డి, రంజిత్, మంద శ్రీను, కాసారపు శ్రీకాంత్, చిలువేరి ప్రసాద్, నరేష్, జమల్పూరి నిఖిల్, చిట్యాలపల్లి సాయి, దర్శనాల రాజశేఖర్, కందుల గంగాధర్, అల్లేశ్వరి గణేష్, కార్తిక్, గడ్డమీది గంగయ్య, గోగికారి గౌతమ్, పిడుగు లక్ష్మా రెడ్డి, ఆదిత్య, సుజిత్, మహంకాళి గంగయ్య, సిరిసిల్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సంబరాలు

**గొల్లపల్లి ప్రభాతవార్త :**



అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందిన సందర్భంగా గొల్లపల్లి మండలంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సంబరాలు జరుపు కున్నారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాల పోరాటం మాదిగల చిరకాల ఆకాంక్ష నెరవేరిందని ఎస్సీ వర్గీకరణ ఆమొదం పొందడానికి ప్రత్యేక చొరవ చూపి మాదిగల పట్ల గళం విప్పిన ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ మరియు వర్గీకరణ బిల్లు ఆమోదించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లకు మాదిగ ఉప కులాలు రుణపడి ఉంటాయని అన్నారు. బుధవారం రోజున మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించనున్నట్లు ర్యాలీ అనంతరం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించడం జరుగు తుందని మాదిగ ఉపకులాల ఉద్యోగులు, మేధావులు హాజరుకావాలని ఎమ్మార్పీఎస్ నాయకులు కోరారు. ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ముల్కల శ్రీనివాస్, మండల అధ్యక్షుడు చెవుల మద్ది రమేష్,తడగొండ విజయ్ తదితరులు సంబరాల్లో పాల్గొన్నారు.

# రేపు ఆయుర్వేద వైద్య శిబిరం

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:**



మాతా రిసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద వారి సౌజన్యంతో రేపు స్థానిక సిఐఆర్ క్లబ్‌లో ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు సిఐఆర్ క్లబ్‌లో ఆయుర్వేద నిపుణులు డాక్టర్ విశ్వనాథ మహర్షి ఉచిత వైద్య పరీక్షలు చేయనున్నారని తెలిపారు. ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, పరిసర గ్రామాల ప్రజలు ఆయుర్వేద వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

# దేవాలయంలో విద్యార్థినీల ప్రత్యేక పూజలు

**ముత్తారం, ప్రభాతవార్త:**



ముత్తారం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థినీలు మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. పదవ తరగతి పరీక్షల్లో మంచి జిపిఎ వచ్చేలా ఆశీర్వదించాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేదమంత్రాలతో విద్యార్థినీలను ఆశీర్వదించారు. ఈ కార్య క్రమంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ స్వప్న, ఉపాధ్యాయులున్నారు.

# భగవద్గీత విజయోత్సవ కార్యక్రమానికి ఐటీ మంత్రికి ఆహ్వానం

**మంథని ప్రభాతవార్త:**



మంథని పట్టణంలో గత రెండు సంవత్సరముల నుండి నిరంతరం గా పారాయణం చేస్తున్న భగవద్గీత సామూహిక గీతాలు కార్యక్రమా నికి రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్‌బాబును నిర్వాహకులు ఆహ్వానిం చారు. మంగళవారం హైదరాబాద్ లోని క్యాంప్ కార్యాలయంలో ఐటీ మంత్రి శ్రీధర్ బాబు ను నిర్వాహకులు కలిసి ఆహ్వాన పత్రికను అందించారు. ఈనెల 23 ఆది వారం రోజున స్థానిక శివ కిరణ్ గార్డెన్స్ లో 5000 మంది గీతా భక్తులతో నిర్వహించనున్న సామూహిక గీతా పారాయణానికి వివిధ మఠాధి పతులు తో పాటు పలువురు హాజరు కానున్నారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కొత్త శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ఓడ్నాల శ్రీనివాస్, మెడగోని రాజమౌళి గౌడ్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# మంథని చివరి ఆయకట్టు రైతులకు సాగునీరు అందిస్తున్న మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు

**కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ముస్కుల సురేందర్ రెడ్డి**

**మంథని ప్రభాత వార్త:**



మంథని చివరి ఆయకట్టు రైతులకు సాగునీరు అందిస్తున్న మంత్రి శ్రీధర్ బాబు కు కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ముస్కుల సురేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.మంగళవారం కన్నాల గ్రామ రైతులతో మాట్లాడుతూ ఈ వేసవి కాలంలో చివరి ఆయకట్టు ప్రాంతమైన మంథని నియోజకవర్గంలోని మంథని, ముత్తారం, కమాన్ పూర్, రామగిరి మండ లంలోని చివరి ఆయకట్టు రైతులకు పొలాలు ఎండిపోకుండా మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవ తీసుకొని అధికారులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ సాగునీరు అందించేందుకు కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. దీంతో మంథని ప్రాంతానికి ఈ వేసవికాలంలో సాగునీరు ఇచ్చి రైతులను ఆదుకున్న మంత్రి శ్రీధర్ బాబుకు అధికారులకు రైతుల పక్షాన సురేందర్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రైతులు కూడా పెద్ద మనసుతో వారి పొలాల్లో సాగునీరు చివరి ఆయకట్టు రైతులకు కూడా నీళ్లు వెళ్లేలా సహకరించాలని కోరారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన డి ఆర్ డి ఓ

**చందుర్తి, మార్చి 18: ప్రభాతవార్త:**

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలో నిర్మించిన పౌల్ట్రీ ఫామ్ పనులను మంగళ వారం డిఆర్డిఒ శేషాద్రి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఏపీ ఓ రాజయ్య, టెక్నికల్ అసిస్టెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు

# సైబర్ నేరాలు,రోడ్డు,మహిళల భద్రతపై అప్రమత్తంగా ఉండాలి

### సిఐ రామ నరసింహారెడ్డి

గొల్లపల్లి ప్రభాతవార్త :

సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, మహిళా భద్రత, చైన్ స్నాచింగ్ ఇతరత్రా నేరాల పట్ల అప్రమత్తంగా వుండాలని ధర్మపురి సిఐ ఏ రామ్ నర్సింహారెడ్డి పేర్కొన్నారు. గొల్లపల్లి మండల కేంద్రంలో గల మోడల్ స్కూల్లో విద్యార్థులకు సైబర్ నేరాలు రోడ్డు ప్రమాదాలు మరియు మహిళల భద్రత గూర్చి అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా సి ఐ మాట్లాడుతూ ఎవరైనా ఫోన్‌లో ఓటీపీలు అడిగితే చెప్పవద్దని ఆన్‌లైన్‌లో తక్కువ ధరల పేరిట మోసం జరు గుతోందన్నారు. విద్యార్థులు అపరచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, కొత్త వ్యక్తులను నమ్మరాదన్నారు. ఎవరైనా సైబర్ మోసాలకు గురైతే 1930 నెంబర్‌కు లేదా 100కు సమాచారం ఇవ్వాలన్నారు చిన్నపిల్లలు మహిళలు వృద్ధుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై చిరంజీవి? సతీష్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సుంకర



రవి, పోలీస్ కళాబృందం, షీ టీం సిబ్బంది, మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# ఘనంగా శ్రీ వెంకటేశ్వరుడి దక్షిణ ,ఉత్తర దిగ్యాత్రలు

### -పోలీస్ స్టేషన్ లో స్వామివారికి పూజలు

ధర్మపురి ప్రభాతవార్త:

ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దక్షిణ, ఉత్తర దిగ్యాత్రల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం వేళలో దేవాలయంలోని స్వామివారికి అభిషేకం, నిత్య హోమం, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం వేళలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఉత్సవమూర్తులను దేవస్థానం ఆవరణలో ఏర్పాటు చేసిన పల్లకిపై ఆసీనులను చేశారు. అనంతరం పూలమాలతో ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. తదుపరి స్వామివారి దక్షిణ దిగ్యాత్రలో భాగంగా మంగళ వాయిద్యాలతో ఊరేగింపుగా స్థానిక పోలీస్ స్టేషన్ కు తీసుకవెళ్లారు. పోలీస్ స్టేషన్లో పోలీస్ అధికారులు స్వామివారికి ఘన స్వాగతం పలకగా, అంతకుముందే పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన వేదికపై ఆసీనులను చేశారు. తదుపరి వేద పండితులు మరోసారి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో పోలీస్ స్టేషన్ కు వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. తదుపరి ఉత్తర దిగ్యాత్రలో భాగంగా స్వామివారిని ఉత్తరం వైపు గల ఉసిరిక వాగు సమీపాన ఉన్న చెట్టు వద్ద కు ఊరేగింపుగా తీసుకువెళ్లి అక్కడే ఏర్పాటు చేసిన వేదికపై ఆసీనులను చేసి మరోసారి ప్రత్యేక



పూజలు నిర్వహించారు. స్వామివారి ఊరేగింపు వెళ్లే వీధుల్లో మహిళలు మంగళహారతులతో స్వామివారికి స్వాగతం పలికారు. పూజల అనంతరం తిరిగి స్వామివారిని దేవాలయానికి తీసుకువెళ్లారు. సాయంత్రం నుండి రాత్రి వరకు నిర్వహించిన ఇట్టి కార్యక్రమంలో దేవస్థానం ఈవో శ్రీనివాస్, ఆలయ కమిటీ చైర్మన్ జక్కు రవీందర్, సీఐ రాం నర్సింహారెడ్డి, ఎస్సై లు ఉదయ్ కుమార్, శ్రీధర్ రెడ్డి, సతీష్ , వివిధ

# ధర్మపురి వార్త

## నృసింహాలయంలో అన్నదానం కోసం రూ 1 లక్ష విరాళం

ధర్మపురి ప్రభాతవార్త:



ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో జరుగుతున్న నిత్య అన్నదానం కోసం కామినేని ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డా. శశిధర్ రూ. 1 లక్ష విరాళం అందించారు. లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాన్ని ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ శశిధర్ మంగళవారం సతీ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయంలోని అన్ని ఆలయాల్లో అర్చకులు వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి శేష వస్త్రాన్ని వారికి అందించారు. దేవస్థానం కమిటీ చైర్మన్ జక్కు రవీందర్, ఆలయ ఈవో శ్రీనివాస్ లు స్వామివారి చిత్రపటాన్ని వారికి అందించారు.

## దొంగతుర్తి లో ఉచిత నేత్ర చికిత్స శిబిరం

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో...

ధర్మారం ప్రభాతవార్త:



ధర్మారం మండలం లో లయన్స్ క్లబ్ ఆఫ్ దొంగతుర్తి అధ్యక్షులు లయన్ దాడి సదయ్య, ఆధ్వర్యంలో రేకుర్తి కంటి ఆసుపత్రి చైర్మన్ లయన్ కొండ వేణుమూర్తి, నిర్వహణలో వైస్ చైర్మన్ లయన్ చిదుర సురేష్ సహకారంతో రీజినల్ చైర్మన్ తన్నీరు రాజేందర్ పర్యవేక్షణలో ఈరోజు దొంగతుర్తి రైతు వేదికలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరానికి 70 మంది హాజరు కాగా 21 మంది కంటి ఆపరేషన్లకు ఎంపిక కాగా వారిని రేకుర్తి కంటి ఆసుపత్రి బస్సులో ఆపరేషన్ల నిమిత్తం పంపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి లయన్ కాల్వ రమేష్, వైస్ ప్రెసిడెంట్ లయన్ ముత్యాల చంద్రశేఖర్, కోశాధికారి లయన్ ఆకుల తిరుపతి, ధర్మారం లయన్స్ క్లబ్ సభ్యులు లయన్ కొత్త మోహన్ తో పాటు దొంగతుర్తి లయన్స్ క్లబ్ సభ్యులు వేల్పుల చంద్రశేఖర్, సంకరి చిన్న ఓదెలు, ఆనుమండ్ల శ్రీనివాస్, టెక్నీషియన్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు సాధించాలి

బుగ్గారం ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం విద్యార్థిని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు సాదించలని వాటిని సాధింకోవాల కృషి చేయాలని మండల విద్యాధికారి వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యాయులు మోహన్ రెడ్డి సూచించారు. మంగళవారం బుగ్గారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా సమయస్ఫూర్తితో పరీక్షలు రాసి మంచి మార్కులు సాధించాలని కోరుకుంటున్నామన్నారు. అందమైన దస్తూరి మంచి మార్కులు సాధించి పెడుతుందని పేర్కొన్నారు. క్రమశిక్షణతో భవిష్యత్తులో ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులు తమకు విద్యా బుద్ధులు నేర్పిన గురువులను శాలువాలు కప్పి, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్యల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయన్నారు కార్యక్రమంలో శ్రీనివాస్, రవి ప్రసాద్, లచ్చున్న, సతీష్, అశోక్, కృష్ణ కుమారి, మనోహర్, రంగ శ్రీనివాస్, అతియ కౌసర్, అరుణ్ కుమార్, శేఖర్, సిఆర్పి పురుషోత్తం, నాగరాజు పాల్గొన్నారు.

## వీర్నపల్లి నూతన ఇంచార్జి ఎమ్మార్వో ముక్తార్ పాషా

వీర్నపల్లి ప్రభాత వార్త:

రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలంలో ఇంచార్జి ఎమ్మార్వోగా విధులు నిర్వహించిన మారుతీ రెడ్డి గంబీరావుపేట మాండలానికి బదిలీ వెళ్లగా మండలానికి నూతన ఇంచార్జి ఎమ్మార్వోగా ముక్తార్ పాషా నియామకం ప్రభుత్వం ఉత్తర్వులు జరిచేసింది

## ఘనంగా ఎమ్మార్పీఎస్ నాయకుల సంబరాలు

ఎండపల్లి ప్రభాతవార్త:



మండలంలోని రాజారాంపల్లి కూడలిలో ఎమ్మార్పీఎస్ ఉమ్మడి వెల్గటూర్ మండల అధ్యక్షుడు చెన్న కుమారస్వామి, నాయకుల ఆధ్వర్యంలో ఎస్‌సి రిజర్వేషన్లకు ఏబీసీలుగా వర్గీకరించి, ఎస్సీ కులానికి చెందిన ప్రతి పెద వారికి రిజర్వేషన్ల ఫలాలు, అలాగే అట్టడుగున ఉన్న వారికి సైతం అందాలనే సంకల్పంతో ఎస్సీ వర్గీకరణ బిల్లును తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో ఆమోదించిన సందర్భంగా, ఎంఆర్ పీఎస్ నాయకులు, బాణాసంచా పేల్చుకుంటూ, కేకులు కట్ చేసి, సంబరాలను జరుపుకున్నారు. ఈ ఆనంద సమయంలో నాయకులు ప్రసంగిస్తూ, భావోద్వేగాలకు గురై, వారి వారి అనుభవాలను నెమరు వేసుకుంటూ, ఏంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణమాదిగ కు, తెలంగాణ ప్రభుత్వానికి, మాదిగ సామాజిక ,ఉపకులాలు నాయకులకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

# బీసీ రిజర్వేషన్ బిల్లు హర్షిస్తూ కాంగ్రెస్ నాయకుల సంబరాలు

### ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

గంభీరావుపేట, ప్రభాతవార్త:

దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లు అసెంబ్లీలో ఆమోదించడాన్ని హర్షిస్తూ కాంగ్రెస్ నాయకులు సంబరాలు జరిపారు. మంగళవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపం ప్రధాన రహదారిలో రాష్ట్ర ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. బిల్లు ఆమోదాన్ని హర్షిస్తూ టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ గతంలో ఏ ముఖ్య మంత్రి, ప్రధాన మంత్రి చేయని విధంగా బీసీ లకు 42శాతం రిజర్వేషన్ చేయడం సాహసోపేతమైన నిర్ణయం అన్నారు. చట్ట సభలలో రిజర్వేషన్ బిల్లు ప్రవేశ పెట్టీ చట్ట బద్ధత చేయడం చారిత్రాత్మకం అన్నారు. గత ప్రభుత్వం 29 శాతంగా బీసీ రిజర్వేషన్ ను అమలు చేస్తే రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం దేశంలోనే మొదటి సారిగా కుల గణన చేసి బీసీ ల లెక్క తేల్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు. బిల్లు ఆమోదం ద్వారా బీసీ లకు విద్య, ఉద్యోగం, రాజకీయ రంగాల్లో న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. బిల్లు ఆమోదానికి కృషిచేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, బిసి సంక్షేమ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, మంత్రివర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలకు బీసీ సామాజిక వర్గం పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పాతూరి అంజిరెడ్డి, డైరెక్టర్లు రాజనర్స్, ప్రభాకర్, సోషల్ మీడియా శంకర్, ప్రసాద్ రావు పార్టీ సీనియర్ నాయకులు పిట్ల వెంకటి, పర్శరాములు, గోపగారి లక్ష్మీ నారాయణ గౌడ్, అక్కపల్లి బాలయ్య, జంగం రాజులు, ప్రవీణ్, బాలయ్య, బంగ్లా రాజు గౌడ్, పెద్దవిని మల్లయ్య, మహేష్, దేశెట్టి రాజశేఖర్, కుమార్, మహెందర్, గుడిగాడి బాలయ్య లతోపాటు పలువురు పాల్గొన్నారు.

# టీబీ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి

## - వ్యాధిగ్రస్తులు క్రమం తప్పకుండా మందులు వాడాలి - కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్,ప్రభాతవార్త:



టీబీ వ్యాధి పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని, అనుమానం ఉన్న వారంతా టీవీ పరీక్ష చేయించుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జాతీయ టీబీ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మెట్రోసెమ్ సంస్థ ఆధ్వర్యంలో టీవీ వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్ల పంపిణీ కార్యక్రమం మొహతాజ్ ఖానాలోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి టీబీ వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాథమిక దశలోనే టీబీని గుర్తించి మందులు వాడితే సులభంగా నయమవుతుందని అన్నారు. అన్ని ప్రభుత్వాసుపత్రిలోనూ టీబీ పరీక్ష అందుబాటులో ఉందని తెలిపారు. రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్న వారికి టీబీ తొందరగా వ్యాపిస్తుందని, అందువల్ల సమతుల పోషకాహారం తీసుకోవాలని సూచించారు. టీబీ వ్యాధి పరీక్షలకు ప్రైవేట్ ఆసుపత్రిలో రూ. 15 వేల వరకు ఖర్చు అవుతుందని, ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ పరీక్ష ఉచితంగా చేయడంతో పాటు మందులు అందిస్తారని తెలిపారు. ప్రభుత్వం తరఫున ప్రతి నెలా టీబీ వ్యాధిగ్రస్తులకు అందిస్తున్న రూ.1000 పోషకాహారానికి వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళా కార్యక్రమ అమలు గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య మహిళ రిజిస్టరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, టీబి ప్రోగ్రామ్ ఆఫీసర్ రవీందర్, ఇమినైజేషన్ ఆఫీసర్ సాజిద, పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగుపై ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలి

**జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ఆయిల్ పామ్ సాగు పెంపుకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి. జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం రోజున సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయిల్ పామ్ మొక్కల గ్రౌండింగ్ పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత సంవత్స కాలంలో ఆయిల్ పామ్ సాగు వివరాలపై రివ్యూ తీసుకున్నారు. రానున్న 2526 సంవత్స రంలో మన జిల్లాలో 3500, ఎకరాలలో ఆయిల్ పామ్ ప్లాంటేషన్ సాగుకోసం చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఆయిల్ పామ్



సాగు పురోగతి పై వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ అధికారులు రెగ్యులర్ మానిటరింగ్ చేయాలని అన్నారు. రానున్న 3 మాసాలలో ప్రతి వ్యవసాయ అధికారి తమ మండల గ్రామాల పరిధిలో ఒక్కో వ్యవసాయ విస్తరణ అధికారి పరిధిలో 50,ఎకరాల్లో లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని, దాని సాధన కోసం ప్రత్యేక కార్యాచరణ అమలు చేసుకొవాలని అన్నారు. జిల్లాలో పెద్ద రైతులను ముందుగా గుర్తించి ఆయిల్ పామ్ సాగు వల్ల కలిగే ఉపయోగాలు వివరిస్తూ, వారిలో ఉన్న భూమిలో కొంత మేర ఆయిల్ పామ్ కు డైవర్ట్ అయ్యేలా చూడాలని అన్నారు. ఆయిల్ పామ్ సాగుకు ఆసక్తి కనబర్చే రైతుల నుంచి త్వరితగతిన మొక్కలకు, డ్రిప్ కు డీడీ లు కట్టించాలని అన్నారు. ఆయిల్ పామ్ మొక్కలు నాటిన రైతుకు సబ్సిడీ అందేలా చూడాలని, డ్రిప్ ఇరిగేషన్ సౌకర్యం వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో చివరి ఆయకట్టు వరకు ఎస్సారెస్పీ సాగు నీరు అందని రైతులకు గుర్తించి రైతులను ఆయిల్ పామ్ సాగుకు డైవర్ట్ అయ్యేలా చూడాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డి.హెచ్.ఎస్.ఓ శ్యామ్ ప్రసాద్, జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ ,లోహియా కంపెనీ సాంకేతిక సలహాదారులు డాక్టర్ ,రంగనాయకులు టెక్నికల్ అడ్వైజర్ , ఉద్యాన అధికారులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్‌లో టర్ఫ్ కోర్టు ఏర్పాటుకు కృషి చేస్తా..

**ముగిసిన హాకీ క్రీడ పోటీలు..**

**కాంగ్రెస్ నేత ప్రణవ్**

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:




హుజూరాబాద్ టర్ఫ్ హాకీ కోర్టు ఏర్పాటుకు కృషి చేస్తానని హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ అన్నారు. కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ పట్టణంలోని స్థానిక హైస్కూల్ క్రీడా ప్రాంగణంలో సీనియర్ క్రీడాకారుడు మోటపోతుల రమేష్ స్మరకార్థం ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర సీనియర్ ఇంటర్ డిస్టిక్ హాకీ టోర్నమెంట్ మంగళవారం ముగిసింది. మూడు రోజుల పాటు ఉత్కంఠ బరితంగా సాగిన హాకీ క్రీడా పోటీలలో కరీంనగర్, మెదక్, హైద్రాబాద్, నిజాంబాద్ జట్లు సెమిఫైనల్స్ కు చేరగా, ఉదయం కరీంనగర్ వర్సెస్ మెదక్ ఫస్ట్ సెమి ఫైనల్స్ ఆడి కరీంనగర్ జట్టుపై మెదక్ 3-1 గోల్స్‌తో విజయం సాదించి, ఫైనల్‌కు చేరింది. రెండో సెమిఫైనల్ నిజాంబాద్



వర్సెస్ హైద్రాబాద్ తలపడగా హైద్రాబాద్‌పై నిజాంబాద్ 1-0 గోల్స్‌తో విజయం సాధించి ఫైనల్‌కు చేరింది. తాడు ఫేస్ కోసం హైద్రాబాద్, కరీంనగర్ జట్లు తలపడగా ఇరు జట్లు చెరోక గోల్ చేయడంతో డ్రాగ ముగిసింది. ఎంపైర్లు స్ట్రోక్ ద్వారా విజేతను నిర్ణయించేందుకు ఇరుజట్ల కెప్టెన్లతో సంప్రదించి నిర్ణయం తీసుకున్నారు. హైద్రాబాద్ నాలుగు గోల్స్‌చేయగా, కరీంనగర్ రెండు గోల్స్ చేయడంతో హైద్రాబాద్ విజేతగా నిలిచింది. రన్‌రప్‌గా నిజాంబాద్, హైద్రాబాద్ మూడో ప్లేస్‌తో సరిపెట్టుకుంది. ముఖ్య అతిథిగా హాజరైన ఒడితల ప్రణవ్, హుజూరాబాద్ ఎసిపి సిహెచ్ శ్రీనివాస్‌జీలు మాట్లాడుతూ హుజూరాబాద్ వేదికగా మరెన్నో టోర్నమెంట్‌లు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం తరుపున పూర్తి సహాయ సహాకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. రానున్న రోజుల్లో హుజూరాబాద్ పెద్దల్లో విద్యావైద్యంతో పాటు క్రీడలకు పెద్దపీట వేస్తామని హామీ ఇచ్చారు. టోర్నమెంట్ నిర్వహించిన ఆర్గనైజింగ్ సెక్రటరీ తోట రాజేంద్రప్రసాద్, హాకీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు కొలిపాక శ్రీనివాస్, గనెశెట్టి ఉమామహేశ్వర్‌లను అభినందించారు. అనంతరం బహుమతులను బహుకరించారు. తెలంగాణ రాష్ట్ర హాకీ అసోసియేషన్ సెక్రటరీ భీమ్‌సింగ్, తెలంగాణ రాష్ట్ర హాకీ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కళ్యాణి, కరీంనగర్ జిల్లా హాకీ అసోసియేషన్ సెక్రటరీ సురేందర్‌సింగ్, జిల్లా ఉపాధ్యక్షులు బండ శ్రీనివాస్, హుజూరాబాద్ పట్టణ సిఐ తిరుమల్‌గౌడ్, కరీంనగర్ జిల్లా హాకీ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ శ్రీనివాస్, పుల్ల పవన్, పిటిలు శ్యాంసుందర్, రవికుమార్, విశ్రాంత పిటిలు రాజిరెడ్డి, ప్రభాకర్, తిరుపతి, సజ్జు, సాయికృష్ణ, రాజేష్, కె రాజేష్, విక్రమ్, సాంబరాజులతో పాటు పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.

# విద్యార్థినికి మెరుగైన వైద్యం అందించాలి

**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**కుక్కకాటుకు గురైన బాలికను పరామర్శించిన కలెక్టర్**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



కుక్క కాటుకు గురై, గాయపడిన విద్యార్థినికి మెరుగైన వైద్యం అందించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని చిన్నబోనాల సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల విద్యాలయంలో ఐదో తరగతి చదువుతున్న విద్యార్థిని గొట్టేముక్కల సువర్ణ పై వీధి కుక్క దాడి చేసి గాయపర్చింది, దీంతో విద్యాలయం సిబ్బంది వెంటనే అప్రమత్తమై ఆ విద్యార్థినిని సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థినిని జిల్లా కలెక్టర్ మంగళవారం పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిపై సూపరింటెండెంట్ లక్ష్మీ మ్నారాయణను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినికి మెరుగైన వైద్యం అందించాలని, పూర్తిగా కోలుకున్న తర్వాత డిశ్చార్జ్ చేయాలని సూచించారు. విద్యార్థినికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకుంటామని ఆమె తల్లితండ్రులకు కలెక్టర్ భరోసా ఇచ్చారు. అనంతరం ఆసుపత్రిలోని వార్డులను, బ్లడ్ బ్యాంక్ ను కలెక్టర్ పరిశీలించారు. వివిధ అనారోగ్య సమస్యలతో చికిత్స పొందుతున్న పేషెంట్లతో మాట్లాడి, వైద్య సేవల తీరుపై వారి అభిప్రాయాన్ని అడిగి తెలుసుకున్నారు. పేషెంట్లకు మెరుగైన వైద్యం అందించడంలో అలసత్వం ప్రదర్శించకుండా విధులు నిర్వర్తించాలని కలెక్టర్ ఆదేశించారు.

# ఆరుతడి వైపు... అన్నదాత చూపు

కొనరావుపేట, ప్రభాతవార్త.



జిల్లా మెట్ట ప్రాంతం కావడం. ఎండల తీవ్రత పెరుగుతుండటంతో సాగునీటి లభ్యత ఈ యాసంగిలో అంతంత మాత్రంగానే ఉంటోంది. వరి సాగుకు నీటి ఎద్దడి సమస్య ఏర్పడుతోంది. జిల్లాలోని పలు ప్రాంతాల్లో వరి ఎండిపోవడంతో జీవాలకు మేతగా మారుతోంది. పూర్తి స్థాయిలో నష్టపోయే ప్రమాదం ఉందని భావించిన పలువురు రైతులు యాసంగిలో మొక్క జొన్న సాగు చేశారు. మొక్క జొన్న సాగుతో శ్రమ, పెట్టుబడి వ్యయం, నీరు, సమయం ఆదా అవుతుందని అన్నదాతలు చెబుతున్నారు. పంట మార్పిడితో భూమిలో పోషక విలువలు పెరిగి వానాకాలంలో సాగు చేసే పంటలకు మేలు జరుగుతుందని చెబుతున్నారు.

### మంగళ్లపల్లిలో యాసంగిలో సాగు చేసిన మొక్క జొన్న

**- జిల్లాలో 1775 ఎకరాల్లో మొక్క జొన్న సాగు**

జిల్లాలో 2.40లక్షల ఎకరాల భూమి పంటల సాగుకు అనుకూలంగా ఉంది. యాసంగిలో రైతులు సాధారణ పంట వరి 178.350లక్షల ఎకరాల్లో సాగు చేయగా 1775.28 ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేశారు. సాగుకు ఎకరాకు రూ.15వేల పెట్టుబడి అవుతోంది. జిల్లాలో 255 గ్రామ పంచాయతీలు ఉండగా సుమారు 30కి పైగా అనుబంధ గ్రామాలు ఉన్నాయి. జిల్లాలో 1,775 ఎకరాల్లో మొక్కజొన్న వేయగా కొనరావుపేట మండలం మంగళ్లపల్లిలోనే ఏకంగా 100కు పైగా ఎకరాల్లో సాగు చేశారు.

### ఆదాయం బాగుంది

**- సాసాల నాగరాజు, రైతు, మంగళ్లపల్లి**



నాకున్న ఐదు ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగు చేస్తున్నా కొద్దిపాటి నీటి సౌకర్యం ఉన్న ఎకరం భూమిలో రెండు దశల్లో మొక్క జొన్న సాగు చేశా. మొదటి దశలో శివరాత్రి సమయానికి పంట చేతికి వచ్చింది. మరో పది రోజుల్లో మిగతా పంట చేతికి వస్తుంది. పంట మార్పిడితో మెరుగైన దిగుబడి వస్తుంది.

### ఆదర్శంగా మంగళ్లపల్లి

పంట సాగులో జిల్లాలోనే మంగళ్లపల్లి గ్రామం ఆదర్శంగా నిలుస్తోంద. ఒక్కో రైతు 5 నుంచి 10 ఎకరాల్లో పత్తి, ఎండు మిర్చి, కూరగాయు సాగు చేస్తుంటారు. యాసంగిలో మొక్క జొన్న సాగు చేయడంతో మంచి దిగుబడి వస్తుంది. పంట మార్పిడి చేయడంతో భూసారం పెరిగి పెట్టుబడి వ్యయం తగ్గుతుంది. అన్నదాతలకు మెరుగైన ఆదాయం సమకూరుతుంది.

## బిఆర్ఎస్ నాయకులవి డైవర్ట్ రాజకీయాలు

**టిఆర్ఎస్ (డి) నాయకులు తోడేటి శంకర్ గౌడ్, డాక్టర్ వాసంపల్లి ఆనంద్ బాబు**

గోదావరిఖని, ప్రభాతవార్త:



రామగుండం నియోజక వర్గంలో బిఆర్ఎస్ నాయకులు డైవర్ట్ రాజకీయాలు చేస్తున్నారని టిఆర్ఎస్ (డి) నాయకులు తోడేటి శంకర్ గౌడ్, డాక్టర్ వాసంపల్లి ఆనంద్ బాబు అన్నారు. మాజీ సిఎం కెసిఆర్ మెప్పు కోసమే ఎర్రవెల్లి ఫామ్‌హౌస్ వరకు రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ గోదావరి గోస పాదయాత్ర చేపట్టారని అన్నారు. మంగళవారం వారు మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గంలోని ప్రజలందరికీ నీటి అవసరాలు తీరాలని ఈ ప్రాంత ప్రజల శ్రేయస్సు కోసమే మీరు పాదయాత్ర చేపడితే నీళ్ల లేక ప్రజలు పడుతున్న ఇబ్బందులపై పాదయాత్రను చేపట్టి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సమస్య తెలిసే విధంగా పాద యాత్రను ఉండాలి కానీ, ప్రతిపక్ష నాయకుడైన బిఆర్ఎస్ వ్యవస్థాపకులు, మాజీ సిఎం కెసిఆర్ వినతి పత్రం ఇచ్చి సమస్య చెబితే ఏం లాభం అని ప్రశ్నించారు. రామగుండం నియోజకవర్గంలో ప్రజలను గందరగోళంలో పడేసే విధంగా బిఆర్ఎస్ నాయకులు డైవర్ట్ రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ డి పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కనుకుంట్ల రమేష్, పార్టీ యూత్ రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఈదునూరి నర్సింగ్, పార్టీ కార్పొరేషన్ ఏరియా అధ్యక్షులు నీలం, బిక్షపతి, తోడేటి స్వరూప, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు శనిగరపు శివకృష్ణ తదితరులు ఉన్నారు.

## సిఇఆర్ క్లబ్ సిమ్మింగ్ పూల్ పున:ప్రారంభం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ2 ఏరియాలోని సిఇఆర్ క్లబ్‌లో ఉన్న స్విమ్మింగ్ పూల్‌ను పున: ప్రారంభించినట్లు జిఎం బి.వెంకటయ్య ఒక ప్రకటన తెలిపారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్యం కోసం సిఇఆర్ క్లబ్ ఉన్న స్విమ్మింగ్ పూల్ మంగళవారం నుంచి పున: ప్రారంభించినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని జిఎం సూచించారు.

## 100 కెవి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

గోదావరిఖని, ప్రభాతవార్త:



రామగుండం కార్పొరేషన్ 48వ డివిజన్‌లో 100 కెవి ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. మంగళవారం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎడిఎ వెంకటేశ్వర్లు, మాజీ కార్పొరేటర్ పొన్నం విద్య లక్ష్మణ్ గౌడ్ హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎఇ జమీల్ పాషా, లైన్ ఇన్‌స్పెక్టర్ ఉప్పు శ్రీనివాస్, లైన్‌మెన్ రాచకట్ల శ్రీను, ఖలీం, విద్యుత్ శాఖ సిబ్బంది, కాంట్రాక్టర్ కృష్ణ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నారాయణ, అశోక్ తదితరులున్నారు.

## హన్మాజిపేట ప్రభుత్వ పాఠశాలలో ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమం

**వివిధ రాష్ట్రాల ప్రజలు ధరించేవేషధారణతో పాఠశాలకు హాజరైన విద్యార్థులు**

వేములవాడ రూరల్ ప్రభాత వార్త:

ఏక్ భారత్ శ్రేష్ట భారత్ కార్యక్రమంలో భాగంగా జడ్పిహెచ్ఎస్ హన్మాజిపేట పాఠశాలలో విద్యార్థులు భారతదేశం లోని వివిధ రాష్ట్రాల ప్రజలు ధరించే వేషధారణతో పాఠశాల కు హాజరయ్యారు. భారతదేశం యొక్క మౌలిక లక్షణమైన భిన్నత్వంలో ఏకత్వాన్ని ప్రతిబింబించే విధంగా వివిధ రాష్ట్రాల వేషధారణ లతో ఆయా రాష్ట్రాల యొక్క ప్రాధాన్యత గురించి విద్యార్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిట్నేని శ్రీకాంత్ రావు, మాజీ ఎస్ఎంసి చైర్మన్ జంకె మల్లేశం, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## పెద్దపల్లి, రామగుండంలో కలెక్టర్ విస్తృత పర్యటన

పెద్దపల్లి జిల్లా బ్యూరో/ గోదావరిఖని, ప్రభాతవార్త:



రామగుండం, పెద్దపల్లి ప్రాంతాలలో మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష విస్తృతంగా పర్యటించారు. గోదావరిఖని జనరల్ ఆసుపత్రి నూతన భవన నిర్మాణ పనులు, ప్రస్తుత ఆసుపత్రిలోని అంతర్గత మరమ్మత్తు పనులను, రామగుండం వీర్లపల్లి లోని ఈశ్వర కృ!!ప వృద్ధాశ్రమం, తబితం ఆశ్రమం, పెద్దపల్లి మండలం అప్పన్న పేట వద్ద ఎస్ఆర్ఎస్‌పి కాలువ, పెద్దపల్లి పట్టణంలోని కూనారం రోడ్ సమీపంలో గల బాల సదనం భవనాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, గోదావరిఖని జనుల ఆసుపత్రిలో వస్తున్న రోగులు వారికి అందుతున్న సేవలు వివరాలను కలెక్టర్ తెలుసుకున్నారు. ఆసుపత్రి భవన నిర్మాణ పనులు, ఆస్పత్రి లోపల చేపట్టిన అంతర్గత మరమ్మత్తు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గోదావరిఖనిలోని ఈశ్వర కృప వృద్ధాశ్రమంలో వృద్ధులకు అవసరమైన వస్తువుల కల్పనకు చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం రామగుండంలోని తబిత ఆశ్రమాన్ని పరిశీలించి తబిత ఆశ్రమంలో ఆగిన భవన నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు అవసరమైన నిధులకు ప్రతిపాదనలు తయారు చేయాలని కలెక్టర్ జిల్లా సంక్షేమ అధికారిను ఆదేశించారు. పెద్దపల్లి మండలంలోని అప్పన్నపేట గ్రామంలో ఎస్ఆర్ఎస్‌పి కెనాల్ వద్ద ఎస్ఆర్ఎస్‌పి నుంచి విడుదలయ్యే నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలని, చివరి ఆయకట్టు మంథని వరకు సాగు నీరు చర్యల అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని, రైతులకు అవసరమైన సాగునీటి సరఫరా లో ఎలాంటి అవాంతరాలు ఉండటానికి వీలు లేదని కలెక్టర్ అధికారులకు సూచించారు. పెద్దపల్లిలోని!! బాలసదనం ప్రారంభించిన మూడు నెలల సమయంలోనే 18 మంది పిల్లలు చేరడం పట్ల కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. బాల సదనంలోని పిల్లలకు అవసరమైన అన్ని రకాల వసతులు కల్పించాలని, పిల్లలు సంతోషంగా గడిపేందుకు వీలుగా అవసరమైన నిధులను ప్రత్యేకంగా మంజూరు చేయడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా సంక్షేమ శాఖ అధికారి వేణుగోపాల్, ఈఈ నీటి పారుదల శాఖ శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ప్రకటించడానికి హర్షిస్తూ మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు కావటి మల్లేశం ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ కుమార్, ఏఎంసీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగ్ గౌడ్ హాజరై కాంగ్రెస్ నాయకులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా కామరెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ ప్రకారం బీసీలకు రిజర్వేషన్ ప్రకటిస్తామని తెలిపారని అన్నారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా కుల గణన చేపట్టి బీసీల శాతాన్ని తెలంగాణ రాష్ట్రంలో ప్రకటించిందని వెల్లడించారు. నిన్నటి రోజు అసెంబ్లీ సమావేశాలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ బిల్లు ప్రవేశ పెట్టడం జరిగిందని, దానిని ఆమోదించడానికి హర్షిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రులకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మచ్చ శ్రీనివాస్, శ్రీకాంత్ గౌడ్, ఇటుకలమహేందర్, పరుశురాములు గౌడ్, భైరినేని రాము, జూపల్లి రాజేశ్వరరావు, గణేష్, ప్రశాంత్ ,పరశురాములు, యోగి, సుద్దాల శ్రీనివాస్ గౌడ్, కర్ణాకర్ గౌడ్, మోర లక్ష్మీ మ్రరాజం, గడ్డం మధుకర్, పెద్దూరి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## మల్లు స్వరాజ్యం 3వ వర్ధంతి సభ

గోదావరిఖని, ప్రభాతవార్త




గోదావరిఖని గంగానగర్ మల్లు స్వరాజ్యం కాలనీలో సాయుధ తెలంగాణ పోరాట యోధురాలు, అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘ జాతీయ నాయకురాలు మల్లు స్వరాజ్యం 3వ వర్దంతి సభను మంగళవారం ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా కాలనీ నిర్మాణం జరిగి 3 సంవత్సరాలు పూర్తి కావస్తున్న సందర్భంగా 2వ ఆవిర్భావ సభను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పెద్దపల్లి జిల్లా సెక్రటరి వై.యాకయ్య మల్లు స్వరాజ్యం చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి కాలనీ ఆవిర్భావ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన సాయుధ తెలంగాణ పోరాటం భూస్వాములని వ్యతిరేకంగా తుపాకి పట్టి పోరాడిన వీరవనిత స్వరాజ్యం అని అన్నారు. ఆమె పోరాటాలు భవిష్యత్‌కు ఆదర్శంగా నిలవాలని కోరుకున్నారు. సమస్యలపై ఈ నెల 25న మున్సిపల్ ఆఫీస్ ముందు పెద్ద ఎత్తున ధర్నా ఉంటుందని, జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ సెక్రటరీ మహేశ్వరీ, జిల్లా కమిటీ సభ్యులు మేదరి సారయ్య, నాయకులు సృజన, అరుణజ్యోతి, భాస్కర్, రజిత, సులోచన, కృష్ణకుమారి, మణెమ్మ, సరిత, పద్మ, వనిత, ఫర్వీన్, పావని, కవిత, స్వప్న, అంజలి, అంకమ్మ, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ నాయకుల నిరసన దీక్ష

గంభీరావుపేట, ప్రభాతవార్త:




ఏబిసిడి వర్గీకరణ పై రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న నిరక్ష ్య ధోరణికి నిరసనగా ఎమ్మార్పీఎస్ నాయకులు మంగళవారం గంభీరావుపేట మండల కేంద్రంలో నిరసన దీక్ష నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయం ఎదుట గల ప్రధాన రహదారిపై దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల శాఖ అధ్యక్షులు బరుకుటం తిరుపతి మాట్లాడుతూ వర్గీకరణ చట్టాన్ని ఆమోదించే వరకు ఎటువంటి ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు చేపట్టరాదని కోరారు. భారత అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు తగిన న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. నిరక్ష ్యం వహించకుండా ప్రభుత్వము ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు నరేష్ వర్మ, పరుశురాములు, ప్రవీణ్, పరుశరాములు, దేవేందర్, ప్రవీణులతోపాటు పలువురు పాల్గొన్నారు.

## 24న గ్రామపంచాయతీ దుకాణాలు 25న సంత వేలం

ప్రభాతవార్త ఎలిగేడుమార్చి:

24 సోమవారం ఎలిగేడు మండల కేంద్రంలోని 19 సెటర్లకు సోమవారం వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు స్పెషల్ ఆఫీసర్ బషీరుద్దీన్ తెలిపారు ముందు వరుసలో ఉన్న 8 సెటర్లకు 20వేల డిపాజిట్ లోపల ఉన్న షెటర్లకు 5000 డిపాజిట్ చేసిన వారు మాత్రమే వేలం పాటలు పాల్గొనే అవకాశం ఉంటుందన్నారు 25 మంగళవారం నిర్వహించే వారసంత వేళములో పాల్గొనేవారు 5000 డిపాజిట్ చేయాలన్నారు వేలంలో పాల్గొనేవారు పాత బకాయిలు ఉంటే పూర్తిగ చెల్లించాలన్నారు ఒకరికి ఒక సెటర్ మాత్రమే కేటాయిస్తారని వేలంలో పాల్గొనేవారు ప్రత్యేక అధికారి కార్యదర్శి పేరా డిడి కానీ నగదు రూపంలో కానీ చెల్లించాలన్నారు